# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

**రిపోర్టర్లు కావలెను**

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 274 | హైదరాబాద్ | గురువారం 20 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-




## మార్చ్ 1 నుంచి మార్చ్ 5 వరకు ప్రత్యేక అసెంబ్లీ..!

- సభలో చర్చ నిర్వహించి బిల్లులకు చట్టబద్ధత
- మార్చి 10 నుంచి పార్లమెంటు సమావేశాలు
- అదే రోజు ఢిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి రేవంత్
- బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కేంద్రానికి వినతి
- కేంద్రం ఆమోదం తెలపకపోతే పోరాటం
- అఖిలపక్ష నేతల్ని ఢిల్లీ తీసుకెళ్లే యోచన!
- అన్ని పార్టీలకు త్వరలో సీఎం లేఖలు
- మార్చి మూడవ వారంలో బడ్జెట్ సమావేశాలు

ఎస్సీ వర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని భావిస్తోంది. వర్గీకరణకు చట్టబద్ధతపై ఒక బిల్లు, బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై మరొకటిబీ విద్య, ఉపాధి రంగాల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించనుంది. ఇందుకోసం మార్చి 1 నుంచి 5 వరకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్లపై మూడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. వాటిపై చర్చ జరిపి, ఆమోదించిన అనంతరం చట్టబద్ధత కల్పించనుంది. ఈ నేపథ్యంలో మూడు బిల్లుల ముసాయిదాల రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. త్వరలోనే ప్రభుత్వానికి ముసాయిదాలు అందనున్నాయి. అవి అందిన వెంటనే రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై చర్చించనుంది. ఆ తర్వాత వాటిని ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేయనుంది. రాష్ట్రంలోని ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలంటూ ఏకసభ్య కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందించిన విషయం తెలిసిందే. మాల, మాదిగల్లోని ఉపకులాలన్నింటినీ మూడు గ్రూపులుగా విభజించింది.



### ఎట్టకేలకు ఉత్కంఠకు తెర

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా..!

- ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- మధ్యాహ్నం 12.35 గంటలకు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం
- 70 అసెంబ్లీ స్థానాల్లో 48 చోట్ల బీజేపీ విజయం
- చాలా సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారంలోకి
- ముఖ్యమంత్రి పదవి కోసం కీలక నేతలు పోటీ
- డిప్యూటీ సీఎంగా ప్రవేశ్ వర్మ
- విజేంద్ర గుప్తాను అసెంబ్లీ స్పీకర్‌గా
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ అసెంబ్లీ స్థానం నుంచి గెలిచినా రేఖాగుప్తా
- విద్యార్థి నాయకురాలిగా రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టి.. సీఎం స్థాయి వరకు
- పితంపుర కౌన్సిలర్‌గా, షాలీమార్ బాగ్-బీ కార్పొరేటర్‌గా పని చేసిన వైనం
- షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి 2015, 2020 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి పరాజయం

ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాసనసభాపక్షం సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో సీఎల్పీ లీడర్‌గా ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఆమె గురువారం మధ్యాహ్నం 12.35 గంటలకు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందిన విషయం తెలిసిందే. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 చోట్ల బీజేపీ విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సైతం ఓడిపోయిన విషయం తెలిసిందే. చాలా సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారంలోకి రాగా.. ముఖ్యమంత్రి పదవి కోసం కీలక నేతలు పోటీపడ్డారు. పర్వేష్ వర్మ సైతం ముఖ్యమంత్రి రేసులో నిలిచారు. అలాగే, జితేంద్ర మహాజన్ సైతం ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడ్డారు. ఇక చివరకు సామాజిక సమీకరణలు, ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉన్న బినోయ్ సామాజిక వర్గానికి చెందిన రేఖ గుప్తా వైపు అధిష్టానం మొగ్గు చూపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎంగా ప్రవేశ్ వర్మ, విజేంద్ర గుప్తాను అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నుకోనున్నట్లు సమాచారం.



# బిఆర్ఎస్‌దే మళ్లీ అధికారం

- ఏప్రిల్ 27న బిఆర్ఎస్ భారీ బహిరంగసభ
- ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ బిఆర్ఎస్ కాదు
- పార్టీని బలోపేతం చేయడానికి దృష్టిసారిస్తాం
- ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు
- అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక
- ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో పార్టీ ప్రతినిధుల సభ
- ఏడాది పొడవునా పార్టీ రజతోత్సవాలు
- కమిటీల ఇన్‌చార్జిగా హరీశ్‌రావు నియామకం
- కాంగ్రెస్‌కు తొత్తుగా మారిన కమ్యూనిస్టులు
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది
- ప్రజల్లో ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతున్నది.. ఇక లేవదు
- తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్
- ఎప్పటికీ తెలంగాణ రక్షణ కవచం బీఆర్ఎస్సే
- డిలీట్ చేస్తే పదేండ్ల ప్రగతి మాయమైతదా?
- తెలంగాణ అసాధారణ పోరాట చైతన్యం ఆవిరికావొద్దు
- మరోపేరుతో మళ్లీ అడుగుపెట్టేందుకు చంద్రబాబు కుట్ర
- ఇంత తెలివితక్కువ పాలనను నా జీవితంలో చూడలేదు
- కాంగ్రెస్ మోసాలను తెలంగాణ సమాజం గ్రహించింది
- రైతులు, మహిళలు, వృద్ధులు అన్నివర్గాలు ఆగమైనయ్
- 14 నెలల్లోనే 57 మంది విద్యార్థులు చనిపోయిండ్రు
- ఎన్నికలు ఎప్పుడువచ్చినా బంపర్ మెజారిటీతో గెలుస్తం
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు రాబోతున్నది
- ఆ నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు పక్కా.. సిద్ధం కండి
- పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంవిఫలమైందని, ప్రజల కోసం పోరాటాలు చేయాలని బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తామని, పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంద ని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకవర్గ సమావేశం జరిగింది. పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీ నరీ అంశాలపై చర్చించారు. పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సు దీర్ఘ ప్రస్థానంపై కేసీఆర్ మాట్లాడారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. బిఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని, ప్రజల కష్టాలు బిఆర్ఎస్‌కు మాత్రమే తెలుసన్నారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏడాది పొడవునా బిఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని, ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బిఆర్ఎస్ ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తామని, ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుందని కెసిఆర్ వెల్లడించారు.

**ఏప్రిల్ 10 నుంచి సభ్యత్వ నమోదు :**

ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు ఉంటుందని, ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు ఉంటుందని కెసిఆర్ వెల్లడించారు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉ ంటుందని, పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ బిర్ఎస్ కాదని, ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ అని పునరుద్ఘాటించారు. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోందని, ఇక లేవదని స్పష్టం చేశారు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్టంగా నిర్మించాలని, పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

ఎట్టకేలకు ఉత్కంఠకు తెర

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా..!

రేఖాగుప్తా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ అసెంబ్లీ స్థానం గెలుపొందారు. ఆమె గతంలో ఢిల్లీ మేయర్‌గా పోటీ చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా కొనసాగారు. ఢిల్లీ పీఠంపురా కౌన్సిలర్.. ఆ తర్వాత మేయర్‌గా పని చేశారు. రేఖాగుప్తా ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేసిన అనుభవం లేకపోయినా.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నది. విద్యార్థి నాయకురాలిగా రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టి.. సీఎం స్థాయి వరకు ఎదిగారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుకుగ్గా వ్యవహరించారు. పితంపుర కౌన్సిలర్‌గా, షాలీమార్ బాగ్-బీ కార్పొరేటర్‌గా పని చేశారు. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి 2015, 2020 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి.. ఆప్‌కు చెందిన బందనాకుమారి చేతిలో పరాజయం పాలయ్యారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో బందనకుమారిని 29వేల ఓట్లకుపైగా తేడా ఓడించి అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు.

రేఖా గుప్తా ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. ఆమె 1974లో హర్యానాలోని జింద్ జిల్లాలోని నంద్‌గఢ్ గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి. రేఖ కుటుంబం 1976లో ఢిల్లీకి మకాం మార్చింది. రేఖ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య ఢిల్లీలోనే పూర్తి చేశారు. బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూూ%) విద్యార్థి విభాగం ఏబీవీపీలో చేరారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్న సమయంలో.. ఆమె దౌలత్ రామ్ కళాశాలలో కార్యదర్శి ఎన్నికల్లో గెలుపొందారు. 1995%-%96లో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. రేఖగుప్తా ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 2003-04లో ఆమె బీజేపీ యువ మోర్చా ఢిల్లీ యూనిట్‌లో చేరి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2004 నుంచి 2006 వరకు బీజేపీ యువ మోర్చా జాతీయ కార్యదర్శిగా సేవలందించారు. 2007 ఉత్తర పితంపుర కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2009 వరకు డీఎంసీలో మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి కమిటీకి ఛైర్‌పర్సన్‌గా పని చేశారు. ఇక 2009లో ఢిల్లీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా, 2010లో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించారు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ స్థానం పోటీ చేసి ఓడిపోయారు.

# మార్చ్ 1 నుంచి మార్చ్ 5 వరకు ప్రత్యేక అసెంబ్లీ..!

గ్రూపు-1లో సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా అత్యంత వెనకబడిన, పట్టించుకోని కులాలను చేర్చి వారికి 1 శాతం రిజర్వేషన్ కల్పించింది. గ్రూపు-2లో ఒక మోస్తరుగా లబ్ధి పొందిన కులాలను చేర్చి వారికి 9 శాతాన్ని ప్రతిపాదించింది. గ్రూపు-3లో మెరుగైన ప్రయోజనాలను పొందిన కులాలను చేర్చి వారికి 5 శాతాన్ని కేటాయించింది. మొత్తంగా కమిషన్ రాష్ట్రంలోని 59 కులాలకు 15 శాతం రిజర్వేషన్లను కేటాయించింది. సర్కారు ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేసింది. నివేదికను బిల్లు రూపంలోకి తీసుకొచ్చి, వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది. అలా చేస్తే రిజర్వేషన్ల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు, కమిషన్ గడువును తాజాగా పెంచడంతో వర్గీకరణలో ఏవైనా మార్పులు ఉంటాయా? అనే చర్చ కూడా జరుగుతోంది.

**రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాటే!**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. ఆ తర్వాత విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనుకుంది. ఇప్పటివరకు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. వాటికి అదనంగా మరో 13 శాతం పెంచాలని నిర్ణయించింది. బీసీలకు పెంచే రిజర్వేషన్‌ను ఏ, బీ, సీ, డీ, ఈ విభాగాల వారీగా పెంచాలని యోచిస్తోంది. అధికారులు కూడా ఆ మేరకే ముసాయిదాలు రూపొందించనున్నట్లు సమాచారం. అయితే బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చేసే చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తే సరిపోదని న్యాయనిపుణులు చెబుతున్నారు. పెంచిన రిజర్వేషన్లు అమలు కావాలంటే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాలి. లేదా పార్లమెంటులో ఈ చట్టాన్ని ఆమోదింపజేసి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. ఈ చట్టానికి కేంద్రం ఆమోదం తెలపకపోతే పోరాటం చేయాలని రేవంత్ సర్కారు భావిస్తోంది.

ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొనిపోవాలని యోచిస్తోంది. అన్ని పార్టీలకు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి లేఖలు రాయనున్నట్లు తెలిసింది. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు రిజర్వేషన్‌ను పెంచే బిల్లుకు చట్టబద్ధత కల్పించి, దాన్ని కేంద్రానికి పంపనున్నారు. మార్చి 10 నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవనున్నాయి. అదే రోజు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రతినిధులు ఢిల్లీ వెళ్లి బీసీలకు రిజర్వేషన్ పెంపు అంశాన్ని ఆమోదించాలని కేంద్రాన్ని కోరనున్నారు. మిగిలిన రాజకీయ పార్టీలను కూడా ఢిల్లీకి రావాలని కోరనున్నట్లు తెలిసింది. అలాగే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కూడా డిమాండ్ చేయనున్నారు. మార్చి మూడో వారంలో ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను నిర్వహించనుంది. 2025-26 ఏడాదికి సంబంధించిన బడ్జెట్‌పై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కీలక శాఖలతో బడ్జెట్ కేటాయింపులు, గతంలో కేటాయించిన నిధుల ఖర్చు సహా అన్ని అంశాలపై సమీక్షలు నిర్వహించింది. ఈ క్రమంలోనే మార్చి 15 నుంచి 30 వరకు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.

# బిఆర్ఎస్‌దే మళ్లీ అధికారం

**పార్టీ మారిన స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం :**

ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయమని, రాష్ట్రంలో ఉపఎన్నికలు వస్తాయని..సిద్ధంగా ఉండాలని యువ నేతలకు బీఆర్%శ్రీ%ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణలో మళ్లీ మనదే అధికారం..మీరే ఎమ్మెల్యేలు..భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలని కేసీఆర్ కోరారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పు రాబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి సంవత్సరం రాష్ట్ర ఆదాయం పెంచుకుంటూ పోయామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుందన్నారు. అప్పటి అధికారులే ఇప్పుడూ ఉన్నారని, అయినా ఈ ప్రభుత్వానికి పనిచేయించుకోవడం రావడం లేదని కేసీఆర్ విమర్శించారు.

**పార్టీ నేతలపై కేసీఆర్ ఆగ్రహం :**

ప్రజలకోసం పోరాటం చేయగల పార్టీ బీఆర్ఎస్ ఒక్కటే అని, కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై మరో పోరాటానికి సిద్ధం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. 2028లో అధికారంలోకి వచ్చేది 100 శాతం తామే అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోగానే స్వంత పార్టీ నేతలు నైరాశ్యం చెందారని, పార్టీలో ఉంటూనే నెగెటివ్ ప్రచారం చేశారని గులాబీ బాస్ మండిపడ్డారు. ఓడిపోయినంత మాత్రాన పార్టీ పని అయిపోయిందని భావించక్కర్లేదని, అలా అనుకుని పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

**ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ :**

ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటన చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు కావస్తున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఏడాది పొడవునా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పార్టీలో వ్యవస్థాగత కమిటీలు వేసేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పార్టీలో విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి, ఆయా కమిటీలకు ఇన్‌ఛార్జిగా మాజీ మంత్రి హరీష్ రావు ను నియమిస్తున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. ఏప్రిల్ 10 నుంచి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి జిల్లాలో చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. కాగా ఏప్రిల్ 10న బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించి పార్టీ ప్లీనరీ సమావేశాలపై చర్చిస్తామని కేసీఆర్ తెలిపారు.

**కాంగ్రెస్‌కు తొత్తుగా మారిన కమ్యూనిస్టులు :**

కమ్యూనిస్టులపై కెసిఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కమ్యూనిస్టులు అధికార పార్టీతో అనుసంధానమై, ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యతను విస్మరించి కాంగ్రెస్‌కు తొత్తులుగా మారిపోయారని ఆరోపించారు. ఈ సమావేశంలో కేసీఆర్, తెలుగుదేశం పార్టీ ప్రస్థానం గురించి కూడా మాట్లాడారు. ఎన్టీఆర్ పడిన కష్టనష్టాలను వివరించారు. టీడీపీ ఎన్టీఆర్ కాలంలో ఉన్న పరిస్థితులను గుర్తుచేశారు.

**నీటివాటాలో రాష్ట్రానికి అన్యాయం :**

నీటివాటాలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని కెసిఆర్ ఆరోపించారు. చంద్రబాబు ఏపీకి నిధులు ఎక్కువగా తీసుకుపోతున్నారని, కృష్ణా జలాలు ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతుందని విమర్శించారు. 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ప్రయోజనం లేదని, తెలంగాణకు జరుగుతున్న నష్టం ప్రజలకు అర్థమవుతోందని, ప్రజలను జాగృతం చేసి రాష్ట్రానికి రక్షణగా ఉంటామని పునరుద్ఘాటించారు. ఈ తెలంగాణ శతాబ్దాల గోస కు ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పెట్టలసిందే నని గట్టి నిర్ణయం తీసుకుని ఒక్కడిగానే బయలుదేరానని, నాడు 2000 సంవత్సరం నుండి మొదలైన తెలంగాణ ఉద్యమ ప్రస్థానం నేటికి 25 ఏళ్లకు చేరుకుందన్నారు. తెలంగాణ సాధన ద్వారానే మన కష్టాలు తీరుతాయని, తాను టీఆర్ ఎస్ పార్టీ పెట్టిన నాడు నాకు ఆఫీస్ కూడా దొరకనివ్వలేదని, కొండా లక్ష్మణ్ బాపూజీ తన నివాసం జలదృశ్యం లో ఆఫీస్ ఇస్తే దానిని నాటి తెలంగాణ వ్యతిరేక చంద్రబాబు ప్రభుత్వం కూల్చి వేసిందన్నారు. తెలంగాణ సమాజం తన చారిత్రక అవసరం దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ నాటి టీ ఆర్ ఎస్ నేటి బి ఆర్ ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు.

అట్లా పురుడుపోసుకున్న బిడ్డను నలిపివేయాలని ఎన్నో కుట్రలు సాగాయని, ఇప్పుడదే చంద్రబాబు నాయుడు మళ్లీ తెలంగాణలో ఏదో రూపంలో అడుగు పెడుతానంటున్నారని, ఇప్పుడు తెలంగాణ మళ్లీ వలసవాద కుట్రలకు బలికావద్దన్నారు. గతం గాయాలనుంచి కోలుకుంటున్నామని, తిరిగి వలస వాద పాలకుల చేతిలో పడితే తెలంగాణ కోలుకోకుండా ఆగమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. అలా జరుగకుండా తెలంగాణకు శాశ్వతంగా న్యాయం జరగాలంటే మనం ప్రజలను తిరిగి చైతన్యం చేయాలని, తెలంగాణకు రక్షణ కవచం బిఆర్ఎస్ పార్టీనే అని, ఆ బాధ్యత ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీద ఉందన్నారు. తెలంగాణ జాతి ప్రస్థానంలో తలెత్తిన గాయాలు బాధలను పూర్తిగా తొలగిపోయేలా%ౌ% స్వేచ్ఛవాయువులు పీల్చుకునే విధంగా, తెలంగాణ తనకు తాను నిలబడాలని పుట్టిందే మన పార్టీ అన్నారు. అటువంటి చారిత్రక పాత్రను పోషించడానికి సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా సంసిద్ధులు కావాలని, అందుకు లోతైన చర్చ కోసం నిర్వహిస్తున్నదే ఈ ప్రత్యేక సమావేశమని తెలిపారు.

**డీ లిమిటేషన్ తరువాత మహిళలకు 53 సీట్లు :**

నియోజకవర్గాల పునర్విభజన తరువాత అసెంబ్లీ స్థానాలు 160కి చేరుతాయని, అందులో మహిళలకు 53 సీట్లు కేటాయిస్తామని కెసిఆర్ వెల్లడించారు. త్వరలో పార్టీలో సమూల మార్పులు ఉంటాయని, శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, మహిళా కమిటీలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ ఇపుడు అభివృద్ధిలో వెనక్కి పోతోందని, గత గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను ఆ స్థితికి తీసుకెళుతున్నారన్నారు. మరోసారి దోపిడీ, వలసవాదుల బారిన పడకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ 25 ఏళ్ల స్ఫూర్తితో మళ్లీ పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు హాజరయ్యారు. కాగా ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు టంకశాల అశోక్ ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరయ్యారు. మధ్యాహ్నం ప్రారంభమైన సమావేశంలో దాదాపు రెండు గంటల పాటు సాగిన ప్రసంగంలో తెలంగాణ చారిత్రక సామాజిక సాంస్కృతిక రాజకీయ పరిణామ క్రమాన్ని కేసీఆర్ వివరించారు. రాజుల కాలం నుండి నిజాం రాజుల దాకా రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటాలు అవి ప్రజల్లో పెంచిన చైతన్యం గురించి కెసిఆర్ వివరించారు.

**పాస్‌పోర్టు రెన్యువల్ చేయించుకున్న కెసిఆర్ :**

అంతకు ముందు కెసిఆర్ సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ వస్తూ సికింద్రాబాద్‌లోని పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిప్లొమేటిక్ పాస్‌పోర్టును అప్పగించి సాధారణ పాస్‌పోర్టును రెన్యువ్ చేయించుకున్నారు. ఆయన వెంట సతీమణి శోభ, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ ఉన్నారు. అక్కడి నుంచి బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసానికి చేరుకుని కాసేపు సేద తీరిన అనంతరం బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యారు.

# నాతోటో వాదనలా!



- మోదీ చెప్పినా నేను వినలేదు
- మీరెంత సుంకం విధిస్తే మేమూ అంతే వేస్తామని ఆయనకు గట్టిగా చెప్పా
- భారత్‌కు ఎటువంటి మినహాయింపూ ఉండదని స్పష్టం చేశా
- ఇకపై అన్ని దేశాలతో ఇలాగే వ్యవహరిస్తాం.. అట్లాగైతేనే దారికొస్తాయి
- భారత్‌లో బోలెడంత డబ్బు.. అక్కడ ఓటింగ్‌కు మనం డబ్బెందుకివ్వాలి?
- అమెరికా కంపెనీల వాహనాలపై భారత్‌లో 100% పన్ను విధిస్తున్నారు
- ఆ దేశంలో టెస్లా ఫ్యాక్టరీ పెడితే అమెరికాకు అన్యాయమే
- ఫాక్స్ ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు

పరస్పర సుంకాల విషయంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారిస్తున్నా తాను వినలేదని, మీరు ఎంత పన్నులు విధిస్తే తామూ అంతే విధిస్తామని ఆయన ముఖం మీదే చెప్పానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. ఈ అంశం మీద తనతో ఎవరూ వాదించటానికి వీల్లేదని పేర్కొన్నారు. తాను ప్రతిపాదించిన పరస్పర పన్నుల నుంచి భారత్‌ను మినహాయించే ప్రసక్తే లేదని తెలిపారు. ఫాక్స్ న్యూస్ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 13వ తేదీన మోదీతో భేటీకి ముందు ట్రంప్.. పరస్పర పన్నుల (రెసిప్రోకల్ టారిఫ్స్) గురించి ప్రకటించిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. తమ ఉత్పత్తులపై ఒక దేశం ఎంత సుంకం విధిస్తే ఆ దేశం ఉత్పత్తులపై అమెరికా కూడా అంతే సుంకం విధిస్తుంది. ప్రస్తుతం అమెరికాకు చెందిన వాహనాలు తదితర ఉత్పత్తుల మీద భారత్ అధిక పన్నులు వేస్తుండగా, భారత ఉత్పత్తుల మీద అమెరికా ఆ స్థాయిలో విధించటం లేదు. మోదీతో జరిగిన సమావేశంలో దీని గురించి ప్రత్యేకంగా ప్రస్తావించానని ట్రంప్ తాజాగా ఫాక్స్ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

'మీరు మా మీద ఎంత పన్ను వేస్తే మేం మీ మీద అంతే పన్ను వేస్తాం అని మోదీకి స్పష్టంగా చెప్పా. దానికి మోదీ స్పందిస్తూ.. అది తనకు ఇష్టం లేదన్నారు. అయినప్పటికీ, నేను మళ్లీ అదే విషయాన్ని పునరుద్ఘాటించా. భారత్‌తోనే కాదు, ప్రతీ దేశంతోనూ ఇకపై మా వ్యవహారం ఇలాగే ఉంటుందని ఆయనకు స్పష్టం చేశా' అని తెలిపారు. పరస్పర పన్నుల గురించి తనతో ఎవరూ వాదించటానికి వీల్లేదని, ఇలా పన్నులు వేస్తేనే ఆయా దేశాలు అమెరికా మీద భారీ సుంకాలు విధించటం ఆపుతాయని ట్రంప్ చెప్పారు.

# మృతిచెందిన జర్నలికుటుంబానికి డా.కంచర్ల రూ.10వేలు ఆర్థిక సహాయం

**విశాఖపట్నం,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):** విశాఖలో ఓ దినపత్రికలో పనిచేస్తున్న వెంకటేష్ మృతిచెందడంతో ఆయన పెద్దఖర్మ నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్(ఏపీజేయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, ప్రముఖ సంఘ సేవకులు డా.కంచర్లచ అచ్యుతరావు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాకు బుధవారం ఉదయం జమచేశారు. విశాఖలో పనిచేస్తున్న జర్నలిస్టులు,కళాకారులు కుటుంబాలకు ఏ చిన్న ఆపద వచ్చినా తొలుత స్పందించేది డా.కంచర్ల అచ్యుతరావు మాత్రమే. ఈ నేపథ్యంలోనే జర్నలిస్టు వెంకటేష్ మృతి వార్త తెలుసుకున్న ఆయన తనవంతు సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా ఇంకా తన నుంచి ఎలాంటి సమాయం కావాలన్నా చేస్తానని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా చేయనంత




ఆర్థిక సహాయం ఒక్క మీడియాలో పనిచేసే జర్నలిస్టులు,వారికుటుంబ సభ్యుల కోసం డా.కంచర్ల అచ్యుతరావు చేస్తూ వస్తున్నారు. కాళాకారులు, క్రీడాకారులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు కంచర్ల తనవంతు సహాయంగా మట్టిఖర్చులకు తానే ముందుండి ఆ మొత్తాన్ని బాధిత కుటుంబాలకు అందజేస్తుండటం విశేషం. జర్నలిస్టులు,మీడియాకి ఇతోధికంగా సహాయం చేస్తున్న డా. కంచర్ల చేయూతపై విశాఖలోని మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కి మద్దతు పలికిన టిడిపి

విశాఖపట్నం,ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం)

:ఉపాధ్యాయ శాసనమండలికి జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మ కి కూటమి మద్దతు ఇస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘు వర్మ కు మద్దతు ఇస్తున్నాం అని అన్నారు.ముఖ్య మంత్రి చంద్రబాబు,యవ నేత యువనేత నారా లోకేష్ ఆదేశాలతో ఈనిర్ణయం తీసుకున్నాము అని తెలిపారు. విశాఖ ఎం పి శ్రీ భరత్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఉన్నత సేవలు అందించి,ఉత్తరాంధ్ర సమస్యలు మీద పోరాటాలు చేసిన ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రఘు వర్మ కు మద్దతు ఇస్తున్నామని అన్నారు.విద్యా మంత్రి నారా లోకేష్




నాయకత్వంలో రఘు వర్మ లాంటి వ్యక్తులు శాసన మండలి లో నిలిస్తే విద్యా రంగ అభివృద్ధి కి మంచి నిర్ణయాలు తీసుకుంటారు అని అన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో పాకలపాటి రఘు వర్మ కు మద్దతిచ్చినట్టు ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ప్రకటించారు.అభ్యర్థి పాకలపాటి రఘు వర్మ మాట్లాడుతూ రాష్ట్ర కోసం అను నిత్యం కష్ట పడే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,వారి నాయకత్వాన్ని మద్దతివ్వాలి. ఉత్తరాంధ్ర వెనుకబాటు రూపు మాపాలని లక్ష్యం తో ముందుకు వచ్చాను. రెండు పర్యాయాలు శాసన మండలి సభ్యుడిగా ఉన్నాను. మరో సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. శాసనమండలి మాజీ సభ్యుడు ఏ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ జగన్ రెడ్డి మూడు రాజదానులు కల తిప్పి కొట్టినవి గత శాసన మండలి ఎన్నికలు అని అన్నారు.ముందు నుంచి రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమి గానే నిలిచాం. ఉత్తరాంధ్ర లో టీచర్ ఓటర్లు రఘు వర్మ అండగా నిలుస్తున్నారు.టిడిపి హయాంలోనే ఎక్కువ టీచర్ పోస్టులు నియామకాలు చేశారు.30 శాతం మించిన ఫిట్ మెంట్ ఇచ్చింది ఒక్క చంద్రబాబే అని పేర్కొన్నారు. శాసనమండలి విప్ డాక్టర్ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పారదర్శకమైన బదిలీ నియామావళి సిద్ధం చేస్తున్నారు.జూనియర్ కళాశాలలు మెరుగు పరుస్తున్నాం.మోడల్ స్కూల్ కోసం కూడా సర్వీస్ రూల్ తీసుకొస్తున్నారు అని తెలిపారు.సమావేశంలో శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు,వంశీ క్రిష్ణ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి:డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

నర్సంపేట, ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):



నర్సంపేట ఆర్టీసీ డిపోలో బుధవారం రోజు ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆధాయాన్ని సమాకుర్చడానికి కృషి చేయాలనీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అన్నారు. ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు నర్సంపేట డిపో లో ఫవర్ అనే శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి ఉద్యోగులకు పలు సూచనలు చేసారు.ఇట్టి తరగతులను పర్యవేక్షణ చేసిన వరంగల్ రిజియన్ డిప్యూటీ ఆర్ ఎం. ఈ కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేందుకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఏం ఎఫ్ ప్రభాకర్ ,ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, సేఫ్టీ వార్డెన్ బాబు, ఏ డి సి మల్లికార్జున్ మరియు డిపో సిబ్బంది సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల పక్షం ఉండే కోరుట్ల విజయ కుమారిని గెలిపించండి

## : పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రమణ్యం

విశాఖపట్నం,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఏవైపు ఒరిగి పోకుండా, ప్రజాపక్షంగా ఉండే అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ (మాజీ ఫ్లోర్ లీడర్) వితపు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు.ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ బలపరిచిన కోరెడ్ల విజయ కుమారి ఏ వైపు ఒరిగిపోకుండా ప్రజాపక్షంగా ఉంటారని ఆయన చెప్పారు. బుధవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞానీ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..2007 సంవత్సరంలో శాసనమండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) గా ఏర్పడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు,లెక్చరర్ల సమస్యలు,వారి ఉద్యోగ భద్రతపై ఎంతగానో కృషి చేశారన్నారు.పిడిఎఫ్ తరపున పోటీ చేసే ఏ ఒక్క అభ్యర్థి కూడా ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయబోరని,విరాళాలు వసూలు చేయరన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదన్నారు.పిడిఎఫ్ తరపున గెలుపొందే అభ్యర్థి భిన్నమైన వాణిని మండలిలో వినిపిస్తారని,ఇది తమ విధానం అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పనిచేసిన తాను, అలాగే మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇదే విధానాన్ని అమలు చేసి నిరూపించడం జరిగిందన్నారు.ఎన్నికలలో విలువలను ప్రచారం చేస్తామన్నారు. ప్రస్తుతం పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న




విజయ్ గౌరి 30 సంవత్సరాల పాటు ఉద్యమాలలో ఉన్నారని, ఆమె కుటుంబం కూడా ఉద్యమాలతో ముడిపడి పనిచేస్తున్నారని తెలిపారు. మొదటిసారిగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పదవికి పిడిఎఫ్ తరఫున మహిళా అభ్యర్థిని పోటీలో నిలపడం జరిగిందన్నారు.గత ఆరున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా ఆరు లక్షల 50 వేల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు దూరం అయ్యారని చెప్పారు.32 వేల ప్రాథమిక పాఠశాలలో మూతపడ్డాయన్నారు. ఇందువల్ల 12 వేల టీచర్ పోస్టులు రద్దు కాబడ్డాయని,ఇప్పటి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా మరికొన్ని ప్రాథమిక పాఠశాలలో మూతపడే పరిస్థితి ఉందని, 24 వేల టీచర్ పోస్టులు రద్దు అయ్యే వీలుందన్నారు.ఇష్టం వచ్చిన విధంగా పాఠశాలల విలీనం సరికాదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు,లెక్చరర్లు 1,24,000 మంది ప్రైవేటు టీచర్ల సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు.వీరికి పిఎఫ్, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు లేవన్నారు. వీరిని కనీసం ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు .గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 2018 సంవత్సరంలో ప్రైవేటు టీచర్ల సమస్యలపై తీవ్ర స్థాయిలో పోరాటం చేయడం జరిగింది అన్నారు.వీరికి సంక్షేమ బోర్డు, వేతన బోర్డు,ప్రత్యేక పెన్షన్,హెల్త్ కార్డులు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేయడం జరిగింది అన్నారు. వీటిలో కొన్ని అమలు చేసేందుకు ఇస్తామని అంగీకరించిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు.ఇటువంటి సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం కృషి చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం పోటీ చేస్తున్న కోరెడ్ల విజయకుమారి ,జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు పొందారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పైన,ప్రజా సమస్యల పైన ధర్నాలు,పికెటింగులు వంటి కార్యక్రమాల్లో పాల్గొని అరెస్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరో ఆరు సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఉపాధ్యాయ రంగానికి ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందుకోవాలని ఉద్దేశంతో ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో ఉన్నారని చెప్పారు.ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు తదితరులు మురళీధర్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ గౌతమ్ నగర్ చౌరస్తాలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



జూబ్లీహిల్స్,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ గౌతమ్ నగర్ చౌరస్తాలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాటూరి రమేష్ మాట్లాడుతూ.... భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడు గా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ,స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు,శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి డాన్ రాజు,బోదాస్ నాగార్జున, ఆంజనేయులు,ఎండి వల్లి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా క్యారం టీం ఛాంపియన్ షిప్ లో తలపడుతున్న భీంగల్ సతీష్, సలీమ్

**-మీడియా సమావేశంలో తెలిపిన సీనియర్ క్యారం ప్లేయర్ కంకణాల రాజేశ్వర్**

భీంగల్, ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):

మహారాష్ట్ర రాష్ట్రం పూణేలోని శివ్ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో 2024- 25 సంవత్సరానికి గాను ఫిబ్రవరి 17 వ తేది నుండి 22 వ తేది వరకు 6 రోజులు నిర్వహిస్తున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారం టోర్నీకి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన నేషనల్ సీనియర్ క్యారం ప్లేయర్ నూతికట్టు సతీష్ (భీంగల్) పార్ట్నర్ అబ్దుల్ సలీమ్ (నిజామాబాద్)లు టీం ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారు.17 వ తేది సోమవారం సిమ్లా రాష్ట్రంతో,18 వ తేది మంగళవారం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర క్యారం క్రీడా కారులతో హోరాహోరీ తలపడి రెండు రౌండ్లలో తమ సత్తా చాటి విజేతలుగా నిలిచారని భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ క్యారం ప్లేయర్ కంకణాల రాజేశ్వర్ బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... మూడవ



రౌండ్ లో మహారాష్ట్రతో తలపడనున్నారని వివరించారు. క్యారం క్రీడకు భీంగల్ పట్టణం ప్రసిద్ధి అని అన్నారు.వరల్డ్ నెంబర్ 2 ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న దయాల రవీందర్ గౌడ్ భీంగల్ కు చెందిన క్యారం ప్లేయర్ కావడం గర్వకారణం అని అన్నారు.క్యారం క్రీడకు ప్రభుత్వాలు సముచిత స్థానాన్నిచ్చి ప్రోత్సహించాలని కోరారు.స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇవ్వడం అభినందనీయం అని కంకణాల రాజేశ్వర్ అన్నారు. అఖిల భారత స్థాయిలో కూడా తమ ప్రత్యేక ప్రతిభా ప్రావీణ్యాన్ని ప్రదర్శించి తెలంగాణ సత్తాను చాటాలని ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ సూచించారు.

# చిన్న, మధ్యతరహా పత్రికలకు అండగా ఉంటాం

**-ప్రతి నియోజకవర్గానికి అక్రిడేషన్ మంజూరు చేయాలి**

**-ప్రభుత్వ ప్రకటనలతో ప్రోత్సాహం అందించాల్సిందే**

**-28న విజయవాడలో కూటమి నేతలకు వినతిపత్రాలు అందజేత**

సీతంపేట,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):

రాష్ట్రము లో చిన్న,మధ్య తరహా పత్రికలకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) గంట్ల శ్రీనుబాబు అన్నారు.బుధవారం విశాఖ పౌరగ్రంథాలయంలో ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జర్నలిస్టులంతా తమ సమస్యలను, ఇబ్బందులను తెలియజేశారు.అనంతరం జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,ఫెడరేషన్ ఆర్బన్ అధ్యక్షుడు పి. నారాయణ్ లు మాట్లాడుతూ చిన్న,మధ్య తరహా మాసపత్రికలకు ప్రభుత్వపరంగా న్యాయం చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తామన్నారు. ప్రధానంగా ఎంప్యానెల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రిడేషన్ల ప్రక్రియను సులభతరము చేయాలని అలాగే, ప్రతి నియోజకవర్గానికి ఒక అక్రిడేషన్ మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అర్హత ఉన్న పత్రికలకు తప్పనిసరిగా ఎంప్యానెల్మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరుతామన్నారు .అలాగే ప్రభుత్వపరంగా ఏటా చిన్న, మధ్య తరహా పత్రికలకు కూడా అవసరమైన మేరకు ప్రకటనలిచ్చి ప్రోత్సహించాలన్నారు. సమాజంలో పెద్ద పత్రికలతో పాటు చిన్న పత్రికలు కూడా నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నా యన్నారు. ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.అయితే



సమావేశంలో తీర్మానించిన అంశాలను తమ రాష్ట కార్యవర్గం ద్వారా 28న విజయవాడలో కూటమి నేతలకు వినతిపత్రాలు అంద జయడంతోపాటు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ,కమిషనర్ కు నివేదిస్తామన్నారు. అలాగే అవసరమైతే మంత్రి నారా లోకేష్కు వినతిపత్రం అందజేసి ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్మాల్ అండ్ మీడియం న్యూస్పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్యక్షుడు జగన్మోహన్, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కె.మదన్తోపాటు చిన్న, మధ్య తరహా పత్రికల నుంచి సుమారు వంద మంది జర్నలిస్టులు, వివిధ పత్రికలకు చెందిన సంపాదకులు, ఆయా అసోసియేషన్ల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు గంట్ల శ్రీనుబాబు, నారాయణను ఘనంగా సత్కరించారు.

# పెద్దేముల్లో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సేవలు.

**-ధరణి ఆపరేటర్ లేక తాత్కాలికంగా నిలిచిపోయినట్లు ఎమ్మార్వో వెల్లడి.**

**-ప్రత్యామ్నాయ ఆపరేటర్ కోసం సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళాము.**

**-రేపటిలోగా అందుబాటులోకి తీసుకువస్తాం : తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్.**

పెద్దేముల్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):

గత నాలుగు రోజుల నుండి ధరణి ఆపరేటర్ అందుబాటులో లేకపోవడంతో, భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు తాత్కాలికంగా నిలిచిపోయినట్లు తాహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్ వెల్లడించారు. ఈ క్రమంలో బుధవారం రిజిస్ట్రేషన్ కోసం వివిధ గ్రామాల నుండి తాహసిల్దార్ కార్యాలయానికి ప్రజలకు ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ దిశా నిర్దేశం చేశారు. గత వారం రోజుల క్రితం స్లాట్ బుకింగ్ చేసుకున్న వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు రిజిస్ట్రేషన్ తేది ఉండడంతో, తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఈ క్రమంలో ధరణి ఆపరేటర్ ముస్తఫా లేకపోవడంతో రిజిస్ట్రేషన్ కు సంబంధించి సేవలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆపరేటర్ అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుతిరిగి వెళ్లి పోయారు. కాగా తొందరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

**ఒకటి రెండు రోజుల్లో ప్రత్యామ్నాయ ఆపరేటర్ను అందుబాటులోకి తెస్తాము : ఎమ్మార్వో.**

ధరణి ఆపరేటర్ ముస్తఫా అనారోగ్యంతో బాధపడుతూ గత నాలుగు రోజుల నుండి విధులకు రాలేకపోయారు. దీంతో ప్రత్యామ్నాయ ఆపరేటర్ను అందు బాటులోకి తేవాలని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాము. కాబట్టి ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందొద్దు.. ఒకటి రెండు రోజుల్లో ప్రత్యామ్నాయ ఆపరేటర్ ను నియమిస్తామని తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మండల ప్రజలకు భరోసానిచ్చారు.



# కొత్త రేషన్ కార్డు కావాలా..?

**-అయితే పాత రేషన్ కార్డులో పేరును తొలగింప చేసుకోవాలి.. తహశీల్దార్ వెల్లడి.**

పెద్దేముల్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డు జారీ ప్రక్రియకు సంబంధించి దరఖాస్తుదారులు గమనించాలి. కొత్త రేషన్ కార్డు కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఎవరైతే ఉన్నారో, అలాంటివారు తాహసిల్దార్ కార్యాలయానికి వెల్లి పాత రేషన్ కార్డులోని పేర్లను తొలగించుకోవాలని ఎమ్మార్వో వెంకటేశ్ ప్రసాద్ సూచించారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఎమ్మార్వో కార్యాలయంలో మనవి పత్రం సమర్పించాలని వెంకటేష్ ప్రసాద్ పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైతే పాత రేషన్ కార్డులో పేర్లను తొలగించని ఎడల.. అలాంటి వారికి కొత్త రేషన్ కార్డులో పేరు వచ్చే అవకాశం ఉండదని వెల్లడించారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎమ్మార్వో కార్యాలయంలో ఆపరేటర్ దగ్గరకు వచ్చి తమ తమ పేర్లను తొలగించుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

**-తాహసిల్దార్ వెంకటేశ్వర ప్రసాద్.**
**-దుగ్గపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మార్వో.**



**పెద్దేముల్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే, సంబంధిత వ్యక్తుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ వెంకటేశ్వర ప్రసాద్ హెచ్చరించారు. గత డిసెంబర్ నెల 23వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో, బుడిగ దస్తప్ప.. తమ పొలానికి దారిని కల్పించాలంటూ ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకున్నాడు. దీంట్లో భాగంగా బుధవారం, జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు, మండల పరిధిలోని దుగ్గపూర్ గ్రామాన్ని సందర్శించినట్లు ఎమ్మార్వో వెల్లడించారు. ఈ క్రమంలో తమ పొలంలోకి వెళ్లకుండా.. మోతే కిష్టయ్య అనే వ్యక్తి బాటను కబ్జా చేశారు. దీంతో తన పొలంలోకి వెళ్లడానికి వేరే దారి లేదు తమకు దారిని కల్పించాలని దస్తాప అధికారులను కోరారు. ఈ మేరకు దుగ్గాపూర్ గ్రామానికి వెళ్లి స్థలాన్ని పరిశీలించగా అది ప్రభుత్వానికి సంబంధించిన భూమి అని ఎమ్మార్వో స్పష్టం చేశారు. త్వరలో భూమికి సంబంధించి సర్వే నిర్వహిస్తామని అన్నారు. ఆ తర్వాత దస్తపు పొలంలోకి వెళ్లడానికి 8 ఫీట్ల రోడ్డును కల్పిస్తామని స్పష్టికరించారు.

## పెద్దగట్టు లింగ మంతుల స్వామి జాతర లో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్,చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం,ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**
సూర్యాపేట జిల్లా, దురాజ్ పల్లి గ్రామంలోని పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర కార్యక్రమంలో ఈరోజు ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు కుటుంబ సమేతంగా మరియు జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించారు.. జాతర చైర్మన్ పోలేపల్లి నరసయ్య వారికి ఘనస్వాగతం పలికి జాతర వైభవాన్ని దగ్గరుండి చూపించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన లింగమంతుల స్వామి జాతర అభివృద్ధి కొరకు ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు కోట్లు రూపాయలు కేటాయించిందని,కానీ ఈ సంవత్సరం అంచనాలకు మించి జాతరకు భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం వలన సౌకర్యాలు పూర్తిస్థాయిలో సరిపోలేదని,మాట ఇస్తే ప్రాణం పోయినా మాట తప్పని యాదవ జాతి కొలుచుకునే లింగమంతుల స్వామి ఆలయాన్ని ఇంకా ప్రభుత్వం శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐదు రోజులు జరిగే ఈ పెద్ద జాతర కార్యక్రమానికి భారీ ఎత్తున యాదవులు పాల్గొనే అవకాశం ఉందని, దీని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించి రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని, వచ్చే ఏడాది జరిగే జాతరకు భారీ ఎత్తున సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న,చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య,పొదిల భూపతి మేకల నాగేశ్వరరావు మలుపుల గణేష్,మెరిగల తిరుపతిరావు,మల్లేశం సత్తి వెంకన్న పల్లెబోయిన శ్రీను, పొదిలి సతీష్,తెల్లబోయిన రమణ,పారి నాగేశ్వరరావు, దాసరి వెంకన్న,చెన్ను వెంకటరమణ,బొల్లి సైదులు పల్లెబోయిన పుల్లారావు పాల్గొన్నారు.

## ఓబీసీ నగర కార్యవర్గ నియామక పత్రాలు అందించిన పుచ్చకాయల వీరభద్రం



**ఖమ్మం, ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**
సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినా కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఓబీసీ నగర ఉపాధ్యక్షులుగా ధనాలకోట రవికుమార్, బత్తుల వీరబాబు,మాదారపు హరినాథ్,2 టౌన్ అధ్యక్షులుగా కాశిని శ్రీనివాసరావు లుగా నియమింప బడిన వారికి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రాబోయే కాలం బీసీ లదేనని బీసీలు ఐకమత్యంగా ఉండి చట్ట సభలలో వారికి రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకునేదాక పోరాడాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని, ప్రభుత్వం బీసీ ల కోసం చేసే కార్యక్రమాలు నూతనంగా ఎన్నికైన బీసీ నాయకులు ప్రతి గడపకు తీసుకెళ్ళాలని కోరారు.నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కులగణన కార్యక్రమం యొక్క ప్రాధాన్యత,దాని వల్ల బీసీ లకు ఒనగూరే ప్రయోజనాలను ప్రతిఒక్క బీసీ బిడ్డలకు వివరించాల్సిన బాధ్యత మనపైన ఉన్నదని,దీని పై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ టీ ఏ అడ్వైజరీ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ గజ్జల వెంకన్న,మైనారిటీ విభాగ నగర అధ్యక్షులు అబ్బాస్ భాయ్ ,50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీరెడ్డి రమేష్,చింతల వెంకన్న, రాచకొండ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పెద్దేముల్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండునట్లు "డిఈ భానుప్రసాద్" వెల్లడించారు. ఘాజీపూర్ సబ్ స్టేషన్ లో పిరియాడికల్ టెస్టులు.. అనగా ట్రాన్స్ఫార్మర్, లైన్ల లకు సంబంధించి వివిధ రకాల మరమ్మత్తులు చేసి, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా టెస్టులు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఘాజీపూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న.. ఖాజీపూర్, అంతారం ఇండస్ట్రియల్ ఏరియా, గొట్లపల్లి, కందనెల్లి, కందనెల్లి తండా తదితర గ్రామాలలో మధ్యాహ్న 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి, విద్యుత్ సంస్థకు, అధికారులకు సహకరించాలని కోరారు.

## నూతనంగా నియమితులైన మొయినాబాద్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన మండల నాయకులు





**మొయినాబాద్,ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**
మండలంలోని మొయినాబాద్ నూతనంగా మున్సిపాలిటీన అయినా తెలిసిన విషయమే అయితే నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీకి కమిషనర్ గా నియమితులైన ఖాజా మొయిజూద్దీన్ ను ఘనంగ సన్మానం చేసి ఒక మొక్కను బహుమతిగా ఇచ్చారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ మొయినాబాద్ లో చాలా అసౌకర్యాలు ఉన్నాయి.మీ సేవ కేంద్రం లేదు,బస్ షెల్టర్ కూడా లేదు మా నగరాన్ని వైభవంగా తీర్చి దిద్దలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన సౌకర్యాలు కలుగచేసి అభివృద్ధి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గునుగుర్తి దర్శన్ (చిన్న )బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, షాబాద్ ప్రవీణ్, పూసల పరమేష్ , షాబాద్ రాజ్ కుమార్, సత్య, కళ్యాణ్ ,శ్రావణ్ ,కర్రోళ్ల భాస్కర్, కుమార్, శ్రీధర్, సందీప్ పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డాక్టర్ శీలం పాపారావు



**ఖమ్మం,ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**
7వ డివిజన్ ఖానాపురం శివాజీ సెంటర్ నందు చత్రపతి శివాజీ మహారాజ్ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో డాక్టర్ శీలం పాపారావు పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే వెన్నపాలు, ఉగ్గుపాల, పౌరుషం తో కన్న దేశం కోసం పోరాడి,హిందూ ధర్మాన్ని కాపాడి,భరతమాత మొఘలుల లో ఖడ్గం చేత పట్టి,మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టి ఒక మహా సామ్రాజని స్థాపించిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వేల్పుల సుధాకర్,కొమిలి శ్రీనివాస్ రావు,అల్లిక అంజయ్య, శ్యామ్ రాథోడ్ ,అంకతి పాపారావు, ఈదుల వీరభద్రం, కృష్ణ నాయక్ , కొమ్ము భాస్కర్ , ఖానాపురం చత్రపతి శివాజీ మహారాజ్ సంకల్ప యూత్ సభ్యులు,ఏబీవీపీ నాయకులు మరియు ఖానాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ లో టిఫిన్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**భీంగల్,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
భీంగల్ పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్ లను మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలో భాగంగా ప్లాస్టిక్ కవర్స్ వాడుతున్న పలు టిఫిన్ సెంటర్ల నిర్వాహకులకు జరిమానా విధించడం జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణ దుకాణ దారులు, హెూటల్స్,బేకరీ షాప్ యజమానులు తప్పనిసరిగా జూట్ బ్యాగులు వాడాలని, హెూటల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ఎడల,ప్లాస్టిక్ కవర్స్ వాడినచో మున్సిపల్ చట్టం-2019 ప్రకారం జరిమానా విధించి చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## ఆరూరు లో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ,ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామం లో మంగళవారం రోజున,నిమ్మల నరసింహగారి కుమారుడు నిమ్మల శేఖర్ మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ బండారు నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్,మచ్చ గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్,మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య ,మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, ప్రైమరీ స్కూల్ చైర్మన్ ఆవుల అంజయ్య పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

**- బషీరాబాద్ మండల పరిధిలోని నీళ్లపల్లిలో ఘటన.**





**బషీరాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజా క్షేత్రం)**
తీవ్రమైన కడుపునొప్పి భరించలేక ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య కి పాల్పడిన ఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బషీరాబాద్ మండలం నీళ్ళపల్లి గ్రామానికి చెందిన సాగర్ (25) అనే యువకుడు గత ఆరు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. తీవ్రమైన కడుపునొప్పిని భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని స్పష్టం చేశారు. తల్లి హరిజన్ నరసమ్మ పెద్ద కూతురు.. కొడుకు అనారోగ్యానికి గురి కావడంతో, సోమవారం ఉదయం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి కి వెళ్ళి, ఆస్పత్రిలోనే ఉంది. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సాగర్ కడుపునొప్పి సమస్యను తలచుకొని మనవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఎవరు లేని సమయన్ని చూసుకొని దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే గత రెండు రోజులుగా తమ్ముడు ఇంటి నుంచి బయటకు రావడంలేదని అనుమానం వచ్చిన అన్న(శామప్ప) ఇంట్లో వెళ్లి చూడగా.. సాగర్ దూలానికి వేలాడుతూ విగతాజీవిగా కనిపించాడు. ఇదే విషయాన్ని ఫోన్ చేసి నరసమ్మకి తెలపగా, తిరిగి గ్రామానికి చేరుకుంది. అప్పటికే స్థానికుల సాయంతో బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రి మార్చురికి తరలించారు. సాగర్ కు ఇంకా పెళ్లి కాలేదు. కాగా మృతికి సంబంధించి ఎవరిపైన అనుమానం లేదని, కడుపునొప్పి సమస్యతోనే సాగర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబీకులు తెలియ చేశారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శంకర్ వెల్లడించారు.

## చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి అభినందన

**-పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం**
**-ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచన**



**ఖమ్మం,ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**-అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ ను లిఫ్ట్ చేయొద్దు.**
**-వ్యక్తిగత వివరాలు చెప్పరాదు.. హెడ్ కానిస్టేబుల్ రమేష్ వెల్లడి.**



**పెద్దేముల్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
సైబర్ నెరగల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ రమేష్ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల పరిధిలో చైతన్య నగర్ గ్రామానికి సంబంధించిన ప్రజలకు సైబర్ మోసాల గురించి పలు విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు లిఫ్ట్ చేయొద్దని సూచించారు. ఈ మధ్యకాలంలో, మీకు ఫోన్ చేసి ఉచితంగా టీవీ, ఫ్రిడ్జ్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి మీకు ఉచితంగా ఇంటికి పంపిస్తామని ఎవరైనా ఫోన్ చేసి చెబితే అలాంటి సైబర్ నేరగల చేతిలో మోసపోవద్దని సూచించారు. అదేవిధంగా, బ్యాంకుకు సంబంధించి వ్యక్తిగత వివరాలు ఎవరైనా అడిగితే చెప్పొద్దని స్పష్టం చేశారు. తద్వారా మీ ఖాతాలో ఉన్న డబ్బులు మొత్తం కాళీ చేస్తారని అభివర్ణించారు. కొత్త నెంబర్ నుండి ఫోన్ చేసి మీకు ఎవరైనా వ్యక్తిగత వివరాలు అడిగిన, డబ్బులు అడిగినా, ఓటిపి నెంబర్ చెప్పండి అని ఫోన్ చేసి ఎవరైనా అడిగితే వెంటనే 1930,100 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలని సూచించారు. దీంతో పోలీసులు వెంటనే మీరు ఉన్న ప్రాంతానికి చేరుకొని సైబర్ నేరగాలను పట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జగన్, అశోక్, జైపాల్ రెడ్డి, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమాకుల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కోడావత్ లక్ష్మణ్



**పాలమాకుల,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలంలో పాలమాకుల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొడవత్ లక్ష్మన్ ను గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో పాలమాకుల గ్రామ నూతన గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. పాలమకుల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి విక్రమ్,జనరల్ సెక్రెటరీ బయ్యని మల్లేష్ కోశాధికారి రంజిత్ నూతన పాలకవర్గ సభ్యులు కార్యదర్శులుగా జి యాదయ్య శ్రావణ్ కుమార్ రాములు, యాదయ్య,పోచన్న కుమార్ రాజు,జరుపుల శీను, మల్లేష్,మధుసూదన్, సురేష్ గౌడ్,ఎండి గోరు వీరిని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్,మాజీ కౌన్సిలర్ కొనమొల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్,దీపా మల్లేష్,రాజశేఖర్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ గౌస్ పాషా,చిన్నగండు రాజేందర్, వెంకట్ రెడ్డి,బిక్య నాయక్ పాల్గొన్నారు.

# లీడర్ పత్రికకు ఆర్డీవో జారీ చేసిన అక్రమ వారంట్ ను రద్దు చేయాలి

**-ఆమెను సస్పెండ్ చేయాలి**

**- రౌండ్ టేబుల్ సమావేశంలో జర్నలిస్టు సంఘాల నేతలు డిమాండ్**

విశాఖపట్నం,డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):
లీడర్ దినపత్రికకు చట్ట వ్యతిరేకంగా విశాఖపట్నం ఆర్ డి ఓ శ్రీలేఖ జారీ చేసిన వారంట్ ను తక్షణమే రద్దు చేయాలని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు,సీనియర్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు.ఈ మేరకు నగరంలోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ వారంట్ ను రద్దు చేయడంతో పాటు ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆమెకు లేని అధికారాన్ని మీడియాపై చెలాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మండిపడ్డారు.లీడర్ దినపత్రికలో ప్రచురించిన కథనాలపై జారీ చేసిన వారంట్ లో ప్రజల శాంతికి భగ్నం కలిగించారని,ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని సి ఆర్ పి సి సెక్షన్ 505 కింద రెండేళ్లకు పైగా జైలు శిక్ష తో పాటు జరినామా కూడా విధించే కేసులు నమోదు చేస్తామని బెదరింపులకు పాల్పడ్డారని తెలిపారు.నిజానికి ఆ చట్టం ఉనికిలో లేదని,దాని స్థానంలో బి ఎన్ ఎస్ ఎస్ ఉందనే విషయం ఆర్ డి ఓకు తెలియక పోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు..పత్రికను ఎందుకు మూసి వేయించరాదని,అక్రిడేషన్లు రద్దు చేస్తామంటూ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పాడారన్నారు.పత్రికను రిజిస్ట్రేషన్



చేసే అధికారం వాటిపై చర్యలు తీసుకు అధికారం కేవలం ప్రెస్ రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా (పిఆర్ జిఐ) కు మాత్రమే ఉందని ప్రెస్ అ క్రి టేషన్ల నిలిపే అధికారం కూడా జిల్లా మీడియా కమిటీలకు తప్ప ఎవరికీ లేదని స్పష్టం చేశారు. మీడియాపై ఈ రకమైన జులుం ప్రదర్శించడం పూర్తిగా పత్రికా స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. లీడర్ ప్రచురించిన కథనాలపై అభ్యంతరాలు ఉంటే ఖండన విడుదల చేయవచ్చని లేదంటే ప్రెస్ మీట్ పెట్టి అభ్యంతరాలు చెప్పొచ్చని పేర్కొన్నారు.దీన్ని విస్మరించి ప్రభుత్వానికి మీడియాకు మధ్య దూరం పెంచే విధంగా ఇలాంటి చర్యలు తగవని పేర్కొన్నారు. ముదపాక కుంభకోణంలో దళితులు,బీసీ,పేదలకు న్యాయం చేయాలని లీడర్ పత్రిక వార్తలు రాస్తే దాన్ని ప్రక్క దారి పట్టించే విధంగా ఈ చర్యలు ఏంటని ప్రశ్నించారు. ముదపాక సమస్య ముఖ్యమంత్రి,డిప్యూటీ ముఖ్యమంత్రి తోపాటు నారా లోకేష్ దృష్టిలో కూడా ఉందని సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని వారిచ్చిన ఆదేశాలను కూడా ఆర్ డివో తప్పుడు నివేదికలతో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి సత్యనారాయణ,జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ రెడ్డి,ఐడిజెఎం రాష్ట్ర అధ్యక్షుడు టి.నానాజీ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కె రాము,ఉపాధ్యక్షుడు కె..చంద్రమోహన్,తెలుగు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఈశ్వర్ చౌదరి,జార్జి,జాప్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు,కె. ఎం.కీర్తన్, ఏపీజేయూ ప్రతినిధి బాలభాను,ఏపీఎంఎఫ్ నాయకులు,కిరణ్ కుమార్, లత,ఏపీయూడబ్ల్యూజే గాజువాక యూనిట్ అధ్యక్షుడు కె.పరశురాం,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు యాదవ్, స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్,సత్యనారాయణ అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ కుమార్,ఐజేయు ప్రతినిధి హరనాథ్,జర్నలిస్టులు ఎం.శ్రీనివాసరావు, సూర్యం,వాల్మీకి నాగరాజు,వాసుదేవ రావు,కాండ్రేగుల వెంకటరమణ,బి. నారాయణరావు,శివ కుమార్ రెడ్డి,బండి శివ,ఎస్. సన్యాసిరావు,ఎం. శ్రీహరి,పృథ్వీరాజ్,భాస్కర్,ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాంపల్లి మాజీ జెడ్పీటీసి ఏవి రెడ్డి



నాంపల్లి,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):
నాంపల్లి మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన యడమ సుమతమ్మ, యడమ యాదయ్య ల కూతురు తన్విక శ్రీ ,విజయ్ లా వివాహం కొండమల్లేపల్లి లోని విజయలక్ష్మి గార్డెన్లో జరిగిన వివాహానికి నాంపల్లి మాజీ జడ్పిటిసి ఏవీ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యసాహసాలకు ప్రతిరూపం ఛత్రపతి శివాజీ మహారాజ్.

**-శివాజీ యువజన సంఘం అధ్యక్షులు బంగ్లా రఘు**

**-ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు.**

పెద్దేముల్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):
ధైర్య సాహసాలకు ప్రతిరూపం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని యువజన సంఘం అధ్యక్షుడు బంగ్లా రఘు అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలో యువజన సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జయంతి పురస్కరించుకొని గ్రామంలోని వీధి వీధినా ఊరేగిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..భారతదేశ చరిత్రలో అమరుడైన వీరులు ఎంతోమంది ఉన్నారు, కానీ ధైర్యం, బుద్ధి, చాకచక్యం, ప్రజా సంక్షేమం అన్నీ కలిసిన గొప్ప రాజు అంటే ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఆయన ఒక సామాన్య రాజకీయ నాయకుడే కాకుండా, నిజమైన యోధుడు, ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన శాసన కర్త అని కొనియాడారు. నేటికీ ఆయన ధైర్య సాహసాలు భారతదేశం గర్వించేలా ఉన్నాయని కీర్తించారు.

**శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు:**

అఫ్జల్ ఖాన్ వధ శత్రువును మోసం చేయించిన చాకచక్యం మొఘల్ సామ్రాజ్యానికి అనుకూలంగా ఉన్న అధికారి అఫ్జల్ ఖాన్, శివాజీని మోసపూరితంగా చంపాలని ప్లాన్ చేశాడు. కానీ శివాజీ తన తెలివితేటలతో ముందుగానే అఫ్జల్ కుట్రను



గ్రహించారు. భుజం చుట్టూ వాఘ్ నఖ్ (పులి గోర్లు) ఉంచుకుని, తాను మోసపోయేంత సులభమైన వాడు కాదని నిరూపించారు. చివరకు, అఫ్జల్ ఖాన్ను తనే స్వయంగా సంహరించారు. కాగా సూరత్ దండయాత్ర %-% మొఘలులపై బలమైన గుణపాఠం మొఘల్ సామ్రాజ్యం తరపున గవర్నర్ షైసా ఖాన్, శివాజీపై దాడి చేసి, ఆయన రాజధాని పూనెను ఆక్రమించాడు. అయితే, రాత్రివేళ స్వల్పమంది సైనికులతోనే పూనెలోని షైస్తా ఖాన్ ఆశ్రమంపై అకస్మాత్తుగా దాడి చేసి అతడికి గుణపాఠం చెప్పారు. షైస్తా ఖాన్ తన ప్రాణాలను కాపాడుకోవడానికి పరుగులు తీశాడు.

**తొలిసారి హిందూ స్వరాజ్య స్థాపన:**

శివాజీ మహారాజ్ హిందూ స్వరాజ్యం అనే గొప్ప సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. ఆయన 1674లో రాయగడ్‌లో రాజ్యాభిషేకం చేసుకుని మరాఠా సామ్రాజ్యపు తొలి ఛత్రపతి అయ్యారు.

**సముద్ర దుర్గాలు - సముద్ర మార్గ రక్షణ:**

శివాజీ మహారాజ్ భారతదేశంలో మొట్టమొదటి సముద్ర దుర్గాలను నిర్మించి, నౌకాదళాన్ని ఏర్పాటు చేసిన ఒక గొప్ప మిలటరీ వ్యూహకర్త. సింధుదుర్గ, జంజిరా, విజయదుర్గ వంటి కోటలు నేడు కూడా ఆయన వైభవాన్ని చెబుతున్నాయి.

**శివాజీ మహారాజ్ ఉత్తమ నాయకత్వ లక్షణాలు:**

ప్రజా సంక్షేమం ఆయన పాలనలో ప్రజల హక్కులను రక్షించారు. న్యాయ పరిపాలన – ఆయన రాజ్యంలో శిక్షానిర్ణయం కఠినంగా ఉండేది.సమతా భావన %-% అన్ని మతాలకు సమాన హక్కులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు బంగ్లా రాఘు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఉప్పరి నరేష్, సహాయక కార్యదర్శి గేల్, బంటు నర్సింలు, కొత్త అంజి, క్రీడా కార్యదర్శి శ్రీధర్, పత్రిక సలహాదారు డివై ప్రసాద్, సలహాదారులు.. ఆనందచారి, యు .శ్రీనివాస్, కే శ్రీనివాస్, భీమ్ రెడ్డి, శివకుమార్, ఎల్లారెడ్డి, నర్సింలు,.. టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్, గ్రామ పెద్దలు మంబపూర్ యాదయ్య, గోపాలకృష్ణ, నల్ల వెంకటరామిరెడ్డి, నర్సిరెడ్డి, బోయిని నరసింహులు, యువకులు పర్యాద రవి కిరణ్, మాధవరెడ్డి, పరిపూర్ణ చారి, చిన్న, బీరప్ప, రాంప్రసాద్, ఆదర్శ్ రెడ్డి గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెహారా లా అందుబాటు ధరల్లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు.



గోపాలపట్నం,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):
బెహరా హాస్పటల్ లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు నెల రోజులపాటు అందుబాటు ధరల్లో ఉంటాయని బెహరా ఆసుపత్రి ఎండి. డాక్టర్ రవితేజ బెహరా తెలిపారు. కాలేయ సంబందిత వ్యాదులకు,కిడ్నీ సంబందిత వ్యాదులకు,గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ స్కాన్ చాలా ముఖ్యమైనది.ఎటువంటి ఆరోగ్య సమస్యలైన త్వరగా తెలుసుకోగలిగితే త్వరగా పరిష్కారం చేసుకొవచ్చు. అటువంటి అత్యవసరమైన అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు బెహరా హాస్పటల్ యాజమాన్యం సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది.ప్రముఖ రేడియో డయోగ్నోసిస్ డాక్టర్ రాహుల్ కుమార్,డాక్టర్ జేడీ వెంకటేష్ లు ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరియు సాయంత్రం ఏడు గంటలనుండి తొమ్మిది గంటల వరకు అందుబాటులో ఉంటారు.ఈ నెల 20 నుండి మార్చి నెల 20 వరకు నెల రోజులపాటు అత్యంత తక్కువ దరలకే అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా అత్యవసర పరిస్థితిలో ఉన్న రోగులకు ఉచ్చిత అంబులెన్స్ సదుపాయం కల్పించి స్కానింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని అవసరమున్న ప్రతీ ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని డాక్టర్ రవితేజ బెహరా తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి:ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాచలం,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):
జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా బుధవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం మరియు నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి, వీరాపురం, చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

# కొర్విచేడు పాఠశాలలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



బషీరాబాద్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):
మండల పరిధిలోని ఎంపీపీఎస్ కొర్విచేడ్ పాఠశాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ... భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్, మరాఠా సామ్రాజ్యాన్ని ఏకం ప్రజల ఆదర అభిమానాలే ఆయుధాలు మలుచుకొని పోరాటాలు కొనసాగించారని అన్నారు. స్త్రీలను గౌరవించి, ప్రజలకు మంచి పరిపాలన అందించారని, తన సైన్యంలో ముస్లింలను కూడా నియమించుకొని సర్వమత సహనంతో పరిపాలన, అందించారని, శివాజీ మహారాజు యొక్క విజయాలను, జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహోపా ధ్యాయులు నాజియా, ప్రియాంక, జయశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి.

**- సిసి రోడ్ పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి.**



పెద్దేముల్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం:
ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి గతంలో ముందుకు సాగుతున్నాయని కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పెద్దముల్ మండల పరిధిలోని రేగొండి గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధుల కింద రూ.5 లక్షల నిధులతో పనులను ప్రారంభించారు. మాట్లాడుతూ.. రేగొండి గ్రామపంచాయతీకి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అభివృద్ధి కొరకు నిధులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి దశలవారీగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జితేందర్ రెడ్డి యువ నాయకుడు మహిపాల్ రెడ్డి, తాండూర్ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ కిరణ్, కోహీర్ రవి, విజయ పటేల్, డివై నర్సింలు ఎండి. మైపూస్, పీటర్ యాదప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎండి. మహమూద్, మానయ్య ,పుల్ల మల్ల బందయ్య, కూరాటి భీమయ్య, కోనేరు అనంతయ్య, జంగలి లింగేష్ ,పాపయ్య, దండగల చంద్రయ్య, ఎండి. హాజ పాషా, కోయిలుకుంది వెంకటయ్య, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# స్వధర్మ పరిరక్షణకు శివాజీ స్ఫూర్తితో పని చేయాలి

**-శివాజీ ఉత్సవ సమితి నాంపల్లి**

నాంపల్లి,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):



స్వధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో పని చేయాలని శివాజీ ఉత్సవ సంత సభ్యులు పానగంటి మహేష్ గౌడ్ అన్నారు.శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను నాంపల్లి లో బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిరు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. ఆచార వ్యవహారాలను కాపాడుకుంటే ప్రకృతిని కాపాడటమే అని పేర్కొన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లను గౌరవించడమే కాకుండానే ఆచరించాలని పేర్కొన్నారు.ధర్మాన్ని రక్షించాలి అంటే ముందుగా దాన్ని ఆచరించాలని స్పష్టం చేశారు.అందుకు హైందవి స్వరాజ్య స్థాపకుడు,హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ధర్మం ఉన్న చోట విజయం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యులు బిరుదోజు భరత్ కుమార్,మోర సాయి కస్తూరి మహేష్,పానగంటి శంకర్ గౌడ్ కామిశెట్టి శివ,పాల హరీష్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వడ్లకొండ రమేష్, కామిశెట్టి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నిజామాబాద్, ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):
సాలూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో ఘనంగా చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు.చత్రపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం మిఠాయిలు తినిపించుకుని స్వీట్స్ పిల్లలకు పంచారు.ఈ కార్యక్రమంలో శేరే భీంరావు, మధురావ్, లాస్మాన్న ,రమణ ,సాయిలు, వెంకటేష్, శ్రీనివాస్, హనుమంతు, నాగయ్య పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహరాజ్

**నిజామాబాద్, ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని మంద జ్యోతి వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ పట్టభద్రులైన ఓటర్లను కోరారు.బుధవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చట్ట సభల ద్వారా ప్రజలకు మేలైన చట్టాలను రూపొందించాల్సిన లోక్ సభ శాసన సభలలో ప్రజలకు మేలు చేయాలన్న ప్రజాస్వామ్య భావన సమానత్వ భావన అంతరించిపోతున్న క్రమంలో అదే భారత రాజ్యాంగ అనుసరణీయాల ప్రకారం శాసనమండలి ఏర్పాటైందని అన్నారు.ఇందులో సమర్థులైన విద్యావంతులను మానవతా వాదులను ఎన్నుకోవాల్సిన శాసనమండలి ఎన్నికలలో ఏ మానవతావాదము ప్రజల పట్ల ప్రేమాభిమానాలు లేని వాళ్లను ప్రజలను దోపిడి చేసి సంపాదించిన డబ్బు బలంతో లక్షల కోట్ల రూపాయలతో మళ్ళీ శాసన మండల ఎన్నికల్లోకి అగ్రకుల రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి పార్టీలు పెద్ద



పెద్ద గుత్తేదారులు,వ్యాపారస్తులైన రెడ్లకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఇవ్వడం అత్యంత దారుణమని నిజంగా కాంగ్రెస్ , బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వారి అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకొని అణగారిన వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్న మహిళా మంద జ్యోతి గారికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని అప్పుడే సమానత్వ విధానాన్ని అనుసరించినట్లు అవుతుందని అన్నారు.భారత రాజ్యాంగ విలువల ప్రకారం ధర్మ సమాజ్ పార్టీ అనగారిన వర్గాల నుంచి మహిళగా నిలపడం జరిగింది విద్యా, వైద్యాన్ని వ్యాపారం చేసేటోళ్లు ప్రజలందరికీ ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యా వైద్యం అందించడానికి శాసనమండలిలో ఏ రకంగా మాట్లాడుతారని ప్రజలను దోచుకోవడం మాత్రమే తెలిసినోళ్లు చట్టసభల్లో ఏమి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు.అందుకని విద్యావంతులైన వివేకవంతులైన మానవతవాదులందరూ ప్రజాస్వామిక ప్రేమికులు అయినా పట్టభద్రులు అందరూ మంద జ్యోతి వరుస సంఖ్య (సీరియల్ నెంబర్) 9 పై మొదటి ప్రాధాన్యత ఓటు ను వేసి గెలిపించాలని భారత రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, సుమన్, రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,జిల్లా అధ్యక్షులు మహిపాల్, జిల్లా నాయకులు ప్రశాంత్, మురళి, గుర్రం రాజేశ్వర్,వివిధ మండల అధ్యక్షులు ఉమేష్, కైలాష్, నిశాంత్ ,మహేష్ ,కిషన్, కాన్షిరాం ,పోషయ్య, పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి:టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి

**నారాయణపురం,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పరిశోధన జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ..హైదరాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బహుజన చక్రవర్తి హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాదులోని శివాజీ నగర్ లో నెలకొని ఉన్న చరిత్రత్మకమైన శివాజీ విగ్రహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శివాజీ మహారాజ్ కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి మాట్లాడుతూ ఆనాటి మొగలాయి సామ్రాజ్యాన్ని ఎదిరించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించడంలో కీలక భూమిక పోషించిన హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శివాజీ లోని ధైర్యసాహసాలను పరిపాలన దక్షతను హిందూ ధర్మ రక్షణ మొదలగు లక్షణాలను యువత అలవర్చుకొని భారతదేశానికి భవిష్యత్ తరాలుగా ఎదగాలని అందరికీ హిందూ సంఘాలకు హిందూ బంధువులందరికీ మేము న్యాయపరమైనటువంటి సలాం అందించడానికి ముందు ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముషం చంద్రశేఖర్,శ్రీరామ్ బంగారు సురేష్,చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన హిందూ బంధువులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన ఎమ్మార్పీఎస్ నాయకులు



**నవాబ్ పేట్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకుడు గేటు వనంపల్లి పరమానందం నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న నవాబ్ పేట్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ఇంచార్జ్ చిడిగిద్ది కిష్టయ్య మాదిగ సీనియర్ నాయకుడు బద్రి మాదిగ ఎమ్మార్పీఎస్ నవాపేట్ మండలం అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం తెలిపారు.

## టిప్పర్ బైకును ఢీ కొట్టగా వ్యక్తి అక్కడికక్కడే మృతి.

**కొండాపూర్ ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**



మండలంలోని మల్కాపూర్ కూడలి వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మారేపల్లి వాస్తవ్యులైన గంజాయి ప్రకాష్ (25) వ్యవసాయ కూలీగా జీవనం కొనసాగిస్తుండేవాడు. బుధవారం మధ్యాహ్నం మల్కాపూర్ చౌరస్తా నుండి మల్కాపూర్ గ్రామానికి వెళుతుండగా బైక్, టిప్పర్ ఢీ కొని టిప్పర్ టైర్ల కింద పడి గంజాయి ప్రకాశం అక్కడికక్కడే మృతి చెందాడు. అదే బైక్ పై వెనుక కూర్చున్న వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న కొండాపూర్ ఎస్సై హరి శంకర్ గౌడ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో ఉన్నటిప్పర్ ను స్వాధీనం చేసుకుని విచారణ చేపడతామని ఎస్సై తెలిపారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**వలిగొండ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని , నాగారం, దుప్పెల్లి, గ్రామాలలో బుధవారం రోజున, చత్రపతి శివాజీ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, గ్రామాలలో యువత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టి పెల్లి కిరణ్, రాజేశ్వర్, పల్సమ్ వెంకన్న, వట్టిపల్లి శేఖర్, రాంబాబు, యువకులు ఇతరులు పాల్గొన్నారు,

## ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థి మృతి.





**-బషీరాబాద్ మండలంలో ఘటన.**

**బషీరాబాద్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థి మృతి చెందిన ఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సాయంత్రం4:30 గంటలకు టాకీ తండాకి చెందిన రాథోడ్ వెంకటేష్ యొక్క కుమారుడు అయిన రాథోడ్ శ్రీరామ్(7) విద్యార్థి ఎస్టి-లంబాడా, అను బాలుడు తన గ్రామం టాకి తండాలో గల రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా..అంతలోనే తాండూర్ నుండి కృద్గీర వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు%ూ 34 ూ% 6545 డ్రైవర్, తన వాహనాన్ని అజాగ్రత్తగా, మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ.. ఎదురుగా ఉన్న రాథోడ్ శ్రీరామ్ ను ఢీ కొట్టాడు. ఈ క్రమంలో శ్రీరామ్ తల, ఛాతీ, ఇతర శరీర భాగాలపై తీవ్రంగా గాయాలు కావడంతో.. వెంటనే చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో తాండూరులోని మాతా శిశుసంక్షేమ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం విధుల్లో ఉన్న వైద్యులు మెరుగైన వైద్యం కోసం శ్రీరామ్ ను హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేశారు. కాగా ఆస్పత్రి నుండి హైదరాబాద్ వెళ్ళుటకు బయటకు వస్తున్న సమయంలో శ్రీరామ్ మరణించాడు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు బస్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ వెల్లడించారు.

## రోస్ బడ్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అన్యువల్ డే కార్యక్రమంలో పాల్గొన్న వెన్ రెడ్డి రాజు




**చౌటుప్పల్,ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రోస్ బడ్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బెగుమ్ జాయి, చైర్మన్ సలీం,డైరెక్టర్ నజీర్ బాబా,మాజీ కౌన్సిలర్ ఎం డి బాబా షరీఫ్.కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహ, షాదిఖానా చైర్మన్ ఎం డి కరీం పాల్గొన్నారు.

## కారు ప్రమాదం.. ప్రాణాలతో బయటపడ్డ విద్యార్థులు



**హైదరాబాద్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
రంగారెడ్డి జిల్లా నార్సింగిలో బుధవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. శంకర్‌పల్లి నుండి నార్సింగి వైపు కారు వెళుతుండగా గండిపేటలోని సీబీఐటీ కళాశాల సమీపంలో ఈ సంఘటన జరిగింది. నివేదికల ప్రకారం, కారు ఒక స్తంభాన్ని ఢీకొట్టడంతో వాహనానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఢీకొన్నప్పుడు అమర్చిన ఎయిర్‌బ్యాగ్‌లు ఓపెన్ కావడంతో ప్రయాణీకులకు ప్రాణనష్టం తప్పింది. కారులో ఉన్న ఇద్దరు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. స్థానికులు వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం చుట్టూ ఉన్న పరిస్థితులను పరిశీలించడానికి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది. నార్సింగి ప్రాంతంలో ఇటీవల జరిగిన వరుస ప్రమాదాల తర్వాత ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 1న జరిగిన ఘోర ప్రమాదంలో ఒక వైద్యుడు మరణించగా, మరొకరు కారు ప్రకటన హోర్డింగ్ స్తంభాన్ని ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో డాక్టర్ జయంత్ (24) మరణించగా, ఆయన సహోద్యోగి డాక్టర్ భూమిక తీవ్రంగా గాయపడి శనివారం మరణించారు. మరో సంఘటనలో, నార్సింగిలో ఒక కారు వారి బైక్‌ను ఢీకొట్టడంతో ఒక జంట మరణించారు. స్థానిక పోలీసులు ప్రమాదంపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## శంకర్ పల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి : మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి బయానంద్



**శంకర్ పల్లి ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ అని శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి బయానంద్ అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ రాజే భోంస్లే మహారాజ్ జయంతి సందర్భంగా మండల పరిధి పలు గ్రామాలలో ఆమె చత్రపతి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ, స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. భరతమాత మొఘలుల గుప్పిట్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న సమయంలో ఓ శక్తి ఈ గడ్డపై పురుడు పోసుకుంది. ఖడ్గం చేత పూని ప్రళయ కాల రుద్రరూపాన్ని ధరించింది. మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టింది. దుర్గమమైన మార్గంలో ఓటమన్నదే లేకుండా ఒక్కో దుర్గాన్ని జయిస్తూ మహా సామ్రాజ్యాన్ని స్థాపించింది. భరతజాతికి ఊపిరిలూది కొత్త జవసత్వాలిచ్చింది. ఆ శక్తి పేరే ఛత్రపతి శివాజీ అని లీలావతి భయానంద్ పేర్కొన్నారు. స్వేచ్ఛ అనేది ఒక వరం, దీనిని ప్రతి ఒక్కరూ పొందే హక్కు ఉంది. స్త్రీలకున్న హక్కుల్లో గొప్పది తల్లికావడమే. మీరు మీ లక్ష్యాలను ప్రేమించడం ప్రారంభించినప్పుడు, మీకు అడ్డంకులు కనిపించవు ముందున్న మార్గం మాత్రమే కనిపిస్తుంది. మీరు ఉత్సాహంగా ఉన్నప్పుడు, పర్వతం కూడా మట్టి కుప్పలా కనిపిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి మందకృష్ణ కీలక విజ్ఞప్తి

**హైదరాబాద్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**ఎస్సీ వర్గీకరణపై శాస్త్రీయంగా ముందుకు వెళ్లని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఓ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం రూపొందించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించాలని కోరారు. ఎవరో ఒకరి ప్రయోజనాల కోసం డీ గ్రూప్ లేకుండా చేశారని అసహనం వ్యక్తం చేశారు. చిన్న చిన్న లోపాలతో అందరికీ న్యాయం జరుగదు. 59 కులాలకు ఎవరి వాటా వారికి దక్కాలని సూచించారు. వర్గీకరణ నివేదికను ప్రకటించే ముందు ప్రభుత్వం తగిన కసరత్తు చేయలేదు. ఆ నివేదికను సబ్ కమిటీ గానీ, కేబినెట్ గానీ అధ్యయనం చేయలేదు. ఆగమేఘాల మీద అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీని వెనుక ఓ మతలబు ఉన్నది. ఈ నెల 7న లక్ష డప్పులు, వేలగొంతుల కార్యక్రమాన్ని నిర్వహించాలనుకున్నాం. దీన్ని రద్దు చేయించడానికే ప్రభుత్వం హడావుడిగా ఎస్సీ వర్గీకరణను ప్రకటించింది' అని తెలిపారు. ఎస్సీలోని అన్ని కులాలు, వాటి ఆర్థిక పరిస్థితులను సరిగా అధ్యయనం చేయకుండా, అంచనా వేయకుండానే ప్రభుత్వం ముందుకెళ్లిందని ఓ మీడియా సమావేశంలో మందకృష్ణ కీలక వ్యాఖ్యలు చేశారు.



## ఘనంగా శ్రీ ముత్యాలమ్మ నాభిశిల విగ్రహ ప్రతిష్టాపన



**వలిగొండ,ఫిబ్రవరి 19 (ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని గోల్నేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి సౌజన్యంతో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో బుధవారం వేద పండితులు బ్రహ్మ శ్రీ కుంభారే మాధవ మహారాజ్ బృందం చే ఆలయంలో ఆహ్వాహిత దేవతాపూజలు హోమం,నాభిశిల మూల మంత్ర హోమం,గర్త సంస్కారం,శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, ప్రాణప్రతిష్టా,నేత్రన్మేలనం, దశాదిక్పాలక భలి,కలశ ఉద్వాసన,పూర్ణాహుతి, గ్రామదేవతల శాంతి మొదలగు పూజలు నిర్వహించి విగ్రహావిష్కరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహ దాత హైదరాబాద్ కు చెందిన సద్ది సందీప్ రెడ్డి,మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి,శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,తుమ్మల యుగందర్ రెడ్డి,మంగళారం వెంకట్ రెడ్డి,ముదిరెడ్డి సుదీర్ రెడ్డి,కోమటిరెడ్డి మాధవ రెడ్డి, చిన్నంశెట్టి మధు,గంగాపురం హరిశంకర్, జోగు యాదయ్య, బురుకల కుమార్,వడిశర్ల మల్లేశం,సోలిపురం సాగర్ రెడ్డి,వెంకటపాపిరెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా జాతికి న్యాయం జరగాలి...!

**-అన్ని కులాలకు ఫలాలు దక్కాలి...!!**

**-జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ కు మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి....**

**హైదరాబాద్ ఫిబ్రవరి 19(ప్రజాక్షేత్రం):**
ఎస్సీ వర్గీకరణ మీద వస్తున్న అభ్యంతరాలను పరిశీలించడానికి నెల రోజుల గడువుతో ముందుకు సాగుతున్న జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ను మంద కృష్ణ మాదిగ కలిసి పలు సూచనలతో కూడిన నివేదికను సమర్పించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణలో ఏ కులానికి అన్యాయం జరగవద్దని, రిజర్వేషన్ల కేటాయింపులో మరియు గ్రూప్ లలో చేర్చబడ్డ కులాల కూర్పులో అన్ని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను క్షుణ్ణంగా కమిషన్ దృష్టికి మంద



కృష్ణ మాదిగ తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నేతకాని వెంకటేష్, పృధ్వీరాజ్, విఠల్, ఇస్మాయిల్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# రోజుకో లవంగం డాక్టర్‌తో పనిలేదు

లవంగాలను నమిలినప్పుడు విడుదలయ్యే లాలాజలం పొట్టలోని ఎన్నో సమస్యలను తగ్గిస్తుంది. పేగుల్లో ఉండే బ్యాక్టీరియా దగ్గరి నుంచి గొంతు నొప్పిని కలుగజేసే బ్యాక్టీరియా వరకు ఎన్నో రకాల సమస్యలకు లవంగం మంచి విరుగుడుగా పనిచేస్తుంది. రోజుకో లవంగం తినడం వల్ల షుగర్, క్యాన్సర్ వంటి పెద్ద పెద్ద వ్యాధుల నుంచి కూడా బయటపడవచ్చు. ప్రతి రోజూ ఒక లవంగాన్ని నోట్లో వేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలుంటాయని ఆయుర్వేదం చెప్తోంది. వీటిని రోజూవారి డైట్ లో చేర్చుకోవడం ఎందుకు అవసరమో తెలుసుకుందాం..

లవంగాలను పంటి నొప్పి నివారణకు ఎన్నో ఏండ్లుగా ఉపయోగిస్తుంటారు. టూత్ పేస్టులు, ఔషధాల్లోనే లవంగం నూనెను వాడుతుంటారు. పంటి నొప్పి తీవ్రంగా బాధిస్తుంటే ఒక లవంగాన్ని బుగ్గన పెట్టుకుని చప్పరిస్తే వెంటనే ఉపశమనం కలుగుతుంది. ఇందులో ఎన్నో యాంటి ఇన్ఫ్లమేటరీ లక్షణాలుంటాయి. అవి నొప్పికి సంబంధించిన కారకాలతో ఫైట్ చేస్తాయి. నోటి నుంచి తరచూ దుర్వాసన వస్తున్న సమస్యతో బాధపడేవారికి లవంగాలు అద్భుతంగా పనిచేస్తాయి. లవంగాలను నోట్లో వేసుకుని నమిలినా, వీటిని చప్పరించినా నోటి దుర్వాసన వెంటనే తగ్గుతుంది. నోరు తాజాగా మారుతుంది. హాలిటోసిస్ ను నయం చేస్తుంది. లవంగాలు నోటిలోని ఏ రకమైన సమస్యనైనా నయం చేయగలవు. ఇది చిగుర్ల జబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. చిగుళ్ల వాపును తగ్గించి, రక్తస్రావాన్ని అరికడుతుంది.

పిల్లలు, పెద్దలు ఇలా అప్పుడప్పుడూ అజీర్తి సమస్యతో బాధపడుతుంటారు. ఇది ఇలాగే వదిలేస్తే కడుపు ఉబ్బినట్టుగా మారి తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. తద్వారా కడుపునొప్పి, తల తిరగడం వంటివి కూడా మొదలవుతాయి. ఇలా ఎప్పుడైనా అనిపిస్తే వెంటనే ఓ చిన్న లవంగం నోట్లో వేసుకుంటే సరి. ఇందులోని ఔషధీయ గుణాలు అజీర్తి సమస్యల నుంచి రక్షిస్తాయి. అంతేకాదు లవంగాలు నమలడం వల్ల డైజెస్టివ్ ఎంజైములు ఉత్పత్తి అవుతాయి. తద్వారా ఇవి మనం తీసుకున్న ఆహారంలోని పోషకాలను శరీరం గ్రహించగలిగేలా చేస్తాయి. తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న వారికి లవంగం ఇచ్చి చూడండి. ఇందులోని బ్యాక్టీరియల్ ప్రాపర్టీలు దగ్గు నుంచి రిలీఫ్ నిస్తాయి. గొంతునొప్పి వేధిస్తుంటే లవంగంతో చేసిన టీని కానీ, లవంగం నేరుగా నమలడం కానీ చేయండి. ఇది గొంతులో ఉండే బ్యాక్టీరియాను తగ్గించి గొంతునొప్పిని తగ్గేలా చేస్తుంది.

# బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రాణాంతకమా?



కోళ్లతోపాటు ఇప్పుడు మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం సృష్టిస్తుంది. అప్రమత్తంగా లేకుంటే ఎవరైనా బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు.పస్తుతం దక్షిణ భారతదేశంలో పలు రకాలు వ్యాధులు జనాలను హడలెత్తిస్తున్నాయి. ఓ వైపు జీబీఎస్ వ్యాధి.. మరోవైపు బర్డ్ ఫ్లూ వ్యాధి. ముఖ్యంగా బర్డ్ ఫ్లూ వ్యాధితో తెలుగు రాష్ట్రాలు అల్లాడిపోతున్నాయి. లక్షలాది కోళ్లు మృత్యువాత పడుతుండటంతో కోళ్ల ఫారం వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోళ్లతోపాటు ఇప్పుడు మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం సృష్టిస్తుంది.

అప్రమత్తంగా లేకుంటే ఎవరైనా బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు. కానీ అసలు ప్రశ్న ఏమిటంటే, ఈ వ్యాధి బారిన పడ్డారో లేదో మీకు ఎలా తెలుస్తుంది? ఈ కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వండని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో పలు రకాలు వ్యాధులు జనాలను హడలెత్తిస్తున్నాయి. ఓ వైపు జీబీఎస్ వ్యాధి.. మరోవైపు బర్డ్ ఫ్లూ వ్యాధి. ముఖ్యంగా బర్డ్ ఫ్లూ వ్యాధితో తెలుగు రాష్ట్రాలు అల్లాడిపోతున్నాయి. లక్షలాది కోళ్లు మృత్యువాత పడుతుండటంతో కోళ్ల ఫారం వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోళ్లతోపాటు ఇప్పుడు మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం సృష్టిస్తుంది. అప్రమత్తంగా లేకుంటే ఎవరైనా బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు. కానీ అసలు ప్రశ్న ఏమిటంటే, ఈ వ్యాధి బారిన పడ్డారో లేదో మీకు ఎలా తెలుస్తుంది? ఈ కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వండని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. బర్డ్ ఫ్లూ అనేది ఒక రకమైన వైరల్ ఇన్ఫెక్షన్. ఇది ప్రధానంగా పక్షులకు, మరింత ఖచ్చితంగా చెప్పాలంటే కోళ్లకు సోకుతుంది. కుక్కలు, పిల్లులు లేదా ఇతర జంతువులు, పక్షులు వీటికి సన్నిహితంగా ఉంటే వాటికి ఈ వ్యాధి సోకవచ్చు. కొన్ని అసాధారణ సందర్భాల్లో మనుషులకు కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. నిజానికి, %ఎ5చీ%1 వైరస్ మనుషులకు సోకడం సర్వసాధారణం. కొన్నిసార్లు ఇది తీవ్రమైన అనారోగ్యానికి కారణమవుతుందని తెలుస్తుంది. ఈ వైరస్ సోకిన పక్షులతో, వాటి రెట్టలతో లేదా కలుషితమైన ప్రదేశాల్లో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది.

ఈ వ్యాధి సంక్రమణ లక్షణాలు మొదట్లో సాధారణ ఫ్లూ మాదిరిగానే ఉన్నప్పటికీ.. ఇది కాలక్రమేణా మరింత తీవ్రమవుతుంది. ఈ వ్యాధి సాధారణ లక్షణాలు అధిక జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, కండరాల నొప్పులు. శ్వాస ఆడకపోవడం. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో ఇది న్యుమోనియా, శ్వాసకోశ వైఫల్యానికి కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి కూడా దారితీస్తుందని వైద్యులు అంటున్నారు. సాధారణంగా ఈ వ్యాధి సోకిన పక్షులకు 2-10 రోజుల తర్వాత ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

# భోజనానికి ముందు గ్లాసు మజ్జిగలో ఈ పొడిని కలిపి తాగితే..!

కిడ్నీలో వచ్చే రాళ్లను వాటి పరిమాణాన్ని బట్టి చికిత్స చేసి శరీరం నుండి తొలగిస్తారు. చిన్న రాళ్లను మాత్రలతో కరిగించవచ్చు. కానీ పెద్ద రాళ్లకు సర్జరీ అవసరం కావచ్చు. కానీ, కొన్ని ఇంటి చిట్కాలను పాటించటం ద్వారా మూత్రపిండాల్లో రాళ్ళు సహజంగా విచ్ఛిన్నమై మూత్రం ద్వారా శరీరం నుండి బయటకు వెళ్లిపోతాయి. అవును, ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల శరీరం నుండి మూత్రపిండాల్లో రాళ్లను బయటకు పంపవచ్చు. అయితే, ఇందులో ఈ పదార్థాన్ని కలిపి తీసుకోవాలని గుర్తుంచుకోండి. కిడ్నీలో రాళ్ళ పరిమాణం, ఆకారంలో మారుతూ ఉంటాయి. ఇసుక రేణువు అంత చిన్నవిగా లేదా గోల్ఫ్ బాల్ అంత పెద్దగా కూడా ఉండొచ్చు. మీ శరీరం నుండి కిడ్నీ రాయిని తొలగించకపోతే, అది పెరుగుతూనే ఉంటుంది. కొన్నిసార్లు మూత్రపిండాలు రక్తం నుండి ఉప్పు, నీరు, పొటాషియం, ఆమ్లం, నైట్రోజన్ వంటి వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయలేకపోతాయి. అప్పుడు ఈ పదార్థాలు పేరుకుపోయి మూత్రపిండాలలో స్ఫటికాలను ఏర్పరుస్తాయి. ఈ స్ఫటికాలు కిడ్నీ స్టోన్ అనే ఘన పదార్థంగా మారుతాయి. మజ్జిగలో కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉన్న మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ అనే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. మజ్జిగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు భోజనానికి ముందు మజ్జిగ తాగడం చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. భోజనానికి ముందు మజ్జిగ తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు విచ్ఛిన్నమై శరీరం నుండి బయటకు పోతాయి. కానీ మజ్జిగలో చిటికెడు ఇంగువా కలుపుకుని తీసుకుంటే అనుకున్న ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువను మజ్జిగలో కలిపి తాగితే, ఎంత పెద్ద కిడ్నీ రాయి అయినా అది విరిగిపోయి మూత్రం ద్వారా బయటకు వెళుతుంది. ఈ పానీయం మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఉత్తమమైనదిగా



నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత చిటికెడు ఇంగువను మజ్జిగలో కలిపి తీసుకుంటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. తొందరగా జీర్ణమవుతుంది. కడుపులో ఏర్పడే అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడానికి మజ్జిగ సహాయపడుతుంది. ఈ సమస్యలతో బాధపడేవారు మజ్జిగలో జీలకర్ర, ఇంగువ, సైంధవ లవణం కలిపి తీసుకున్నట్లయితే ఉదర సమస్యలు తగ్గుతాయి. అలాగే పరగడుపున మజ్జిగ తాగితే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

# రోజుకు రెండు యాలకులు తింటే చాలు..



ఆహారానికి మంచి సువాసనను అందించే యాలకుల్లో ఔషధ గుణాలూ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాత, పిత్త, కఫాలను సమతూకంలో ఉంచడంలో సాయపడతాయి. జీర్ణశక్తి మొదలుకుని శ్వాసవ్యవస్థ పనితీరు మెరుగుదల వరకు అనేక రకాలుగా యాలకులు మేలుచేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. యాలకులతో జీర్ణ వ్యవస్థకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. తిన్న తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపిస్తే రెండు యాలకులు నోట్లో వేసుకుని నమిలితే చాలు.. సత్వర ఉపశమనం లభిస్తుంది. ప్రతి రోజూ రాత్రి పడుకునే ముందు యాలకులు తింటే గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి పొట్ట సమస్యలు తగ్గిపోతాయని నిపుణులు చెబుతున్నారు. యాలకులు శరీర జీవక్రియలను నెమ్మదిగా పెంచుతాయి. వీటిలో ఉండే థర్మోజెనిక్ గుణాలు శరీరంలో క్యాలరీలను సమర్థంగా కరిగించేస్తాయి. రాత్రివేళ యాలకులు తింటే బరువు తగ్గడానికి కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. యాలకులలో ఉండే డైయూరెటిక్ గుణాలు ఉంటాయి. దీంతో శరీరంలో పేరుకున్న మలినాలు బయటికి వెళ్లిపోతాయి. అలా కిడ్నీల ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి. శరీరానికి ఉన్న సహజ డిటాక్స్ క్రమాన్ని మెరుగుపరుస్తాయి. రాత్రి వేళ యాలకులు నమిలితే నోటి దుర్వాసన దూరమవుతుంది.

దంతాలు, చిగుళ్లకు హానికరమైన బ్యాక్టీరియా నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల సుగంధం మనసుకు ప్రశాంతత చేకూరుస్తుంది. ఒక కప్పు యాలకుల టీ తాగితే శరీరంలో స్ట్రెస్ హార్మోన్ కార్టిసోల్ స్థాయులు తగ్గుతాయి. అలా ఒత్తిడి నుంచి ఉపశమనం దొరుకుతుంది. యాలకులతో కేవలం ఆరోగ్య ప్రయోజనాలు మాత్రమే కాదు..చర్మం,

జుట్టు సమస్యలను కూడా నయం చేసే లక్షణాలు కలిగి ఉంటాయి. యాలకుల్లో ఉండే యాంటి ఆక్సిడెంట్లు రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో చర్మం మెరిసేలా తయారవుతుంది. యాంటి బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలపై పోరాడతాయి. యాలకుల్లో ఉండే పోషకాలు జుట్టును బలంగా చేస్తాయి. చుండ్రును కూడా తగ్గిస్తాయి.

# తొక్కే కదా అని తీసి పారేయొద్దు..



సాధారణంగా మనమందరం అరటి పండు తినేసి, తొక్కను పడేస్తాం. కానీ తొక్క చేసే ప్రయోజనాలు తెలిస్తే.. తొక్కను కూడా పడేయారు. ఏంటి తొక్కతో ప్రయోజనాలా ఏంటవి అనుకుంటున్నారా? అరటిపండు మన శరీరానికి ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. ఇందులో ఫైబర్ కూడా ఉంటుంది. అలాగే, అరటి తొక్కతోనూ అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అరటి తొక్కలు మిథేన్ వాయువును ఉత్పత్తి చేస్తాయి. వీటిని మొక్కల చుట్టూ వేయడం వల్ల కంపోస్ట్‌లా ఉపయోగపడతాయి. అరటిపండు తొక్కతో పురుగులను బంధించేందుకు ట్రాప్ తయారు చేయొచ్చు. ప్లాస్టిక్ బకెట్‌లో అరటి తొక్కను వేయడం వల్ల పురుగులు ఆకర్షితమవుతాయి. అరటి తొక్కలు కంపోస్ట్ మాదిరి పని చేస్తాయి. అరటి తొక్కలో ఉండే పొటాషియం, ఫాస్ఫరస్ మొక్కలు బాగా ఎదగడానికి సహాయపడతాయి. అరటి తొక్కలు ఫెర్టిలైజర్ మాదిరి పనిచేస్తాయి. ఇవి మొక్కలకు కావాల్సిన పోషకాలను నెమ్మదిగా రిలీజ్ చేస్తాయి. దోమలు లేదా ఏదైనా ఇతర కీటకాలు కుట్టినప్పుడు చాలా మంటగా ఉంటుంది. అవి కుట్టిన చోట అరటి తొక్కతో రుద్దడం వల్ల దురద తగ్గుతుంది. అరటితొక్కలోని తెల్లటి భాగాన్ని మొఖంపై 10 నిముషాల రుద్దాలి. చర్మం మెరిసిపోతుంది. దంతాలు పచ్చగా ఉన్నట్లయితే అరటి తొక్కని పంటిపై రుద్దండి. ఇలా రబ్ చేయడం వల్ల దంతాలు తెల్లగా ఉంటాయి. పంటిపై మరకలు అన్నీ కూడా తొలగుతాయి. అలాగే, అరటి తొక్కల్ని ముఖానికి రాసుకుంటే ముఖం కాంతివంతంగా మారుతుంది. అందంగా కనపడొచ్చు. ఇందులో ఉండే విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి బాగా సహాయపడతాయి. చేతులు, కాళ్లకు ముళ్లు, చెక్క ముక్కలు గుచ్చుకున్న సందర్భాల్లో దానిపై అరటితొక్కను 30 నిముషాల పాటు ఉంచితే అందులోని ఎంజైమ్‌ల కారణంగా లోపల ఉన్న ముళ్లు బయటికి వస్తుంది. అరటి పండు తొక్క లోపలి భాగాన్ని తినడం వల్ల రాత్రిళ్లు మంచి నిద్ర పడుతుంది.

# మద్యం తాగితేనే ఆ సమస్య వస్తుందనుకుంటే పొరబడినట్లే..



ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. మద్యం తాగడం వల్ల లివర్ ఫ్యాటీ అవుతుందని చాలా మంది అనుకుంటారు. ఫ్యాటీ లివర్ ఆల్కహాల్ వల్ల మాత్రమే కాదు ఈ 5 విషయాల వల్ల కూడా వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫ్యాటీ లివర్ గురించి వైద్యులు ఏం చెబుతున్నారు..? ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి.. కొవ్వు కాలేయం క్రమంగా మొత్తం శరీరాన్ని దెబ్బతీస్తుంది. సకాలంలో చికిత్స అందకపోతే, రోగి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది. అయితే ఫ్యాటీలివర్ ను రెండుగా విభజిస్తారు. ఫ్యాటీ లివర్ సమస్యను ఆల్కహాలిక్, నాన్ ఆల్కహాలిక్ గా పేర్కొంటారు. మద్యం తాగేవారిలో ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. మద్యం తాగని వారిలో కనిపించేది సమస్యను నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్‌గా పేర్కొంటారు. ఏదీ ఏమైనా ఫ్యాటీ లివర్ సమస్యను తీవ్రంగా పరిగణిస్తారు.. అయితే.. లివర్ సమస్యల్లో ఆల్కహాల్ ఫ్యాటీ లివర్ ఎక్కువగా ఉంటుంది. అయితే.. కొవ్వు కాలేయం ఏర్పడటానికి అనేక కారణాలు ఉండవచ్చు. కొవ్వు కాలేయ సమస్యకు కారణమయ్యే విషయాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు..? కొవ్వు కాలేయం ఆల్కహాల్ వల్ల మాత్రమే కాకుండా అనేక ఇతర కారణాల వల్ల కూడా వస్తుంది. అధిక బరువు, బొడ్డు కొవ్వు (బెల్లీ ఫ్యాట్) అధికంగా ఉండటం వల్ల కూడా కొవ్వు కాలేయ సమస్య వస్తుంది.

అధిక రక్తపోటు కారణంగా కూడా కొవ్వు కాలేయ సమస్య రావచ్చు. డయాబెటిస్ వల్ల కూడా ఫ్యాటీ లివర్ రావచ్చు. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల కూడా ఫ్యాటీ లివర్ సమస్య రావచ్చు. అధిక ట్రైగ్లిజరైడ్ కారణంగా కూడా కొవ్వు కాలేయ సమస్య రావచ్చు.



ప్రజా క్షేత్రం

# ‘పుష్ప2’ ఫైనల్ కలెక్షన్స్.. ప్రకటించిన మేకర్స్




పుష్ప2 ఫైనల్ కలెక్షన్స్‌ను మేకర్స్ ప్రకటించారు. గతేడాది డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అనేక రికార్డులను రప్పా.. రప్పా.. రప్పా అంటూ దాటుకుంటూ వచ్చేసింది. 75 రోజుల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 1871 కోట్ల (గ్రాస్) వసూలు చేసినట్టు చిత్ర యూనిట్ వెల్లడించింది. 2024లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా ‘పుష్ప 2’ నిలవడమే కాకుండా బాలీవుడ్ ఇండస్ట్రీగా నిలిచింది. సినిమా విడుదలైన ఆరు రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి భారతీయ మూవీగా పుష్ప2 రికార్డ్ క్రియేట్ చేసింది. ఇండియన్ సినిమా హిస్టరీలో అత్యధిక వసూలు సాధించిన చిత్రాల జాబితాలో ‘దంగల్’ (రూ.2024 కోట్లు) టాప్‌లో కొనసాగుతుంది. రెండో స్థానంలో ‘పుష్ప2’ (రూ. 1875 కోట్లు), మూడో స్థానంలో బాహుబలి–2 (రూ.1810 కోట్లు) ఉంది. తర్వాతి స్థానాల్లో ఆర్ఆర్ఆర్ (రూ.1387 కోట్లు), కేజీయఫ్– 2 (రూ.1250 కోట్లు), కల్కి 2898 ఏడీ (రూ.1153 కోట్లు), జవాన్ (రూ.1148 కోట్లు), పఠాన్ (రూ.1050 కోట్లు) వరుసగా ఉన్నాయి. ముఖ్యంగా పుష్ప2 సినిమాకు బాలీవుడ్‌లోనే అత్యధికంగా కలెక్షన్స్ వచ్చాయి. 100 ఏళ్ల బాలీవుడ్ చరిత్రలో పుష్పగాడికి ప్రత్యేక స్థానం దక్కింది. కేవలం హిందీ బెల్ట్‌లోనే రూ. 850 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. అక్కడ త్రీడీ వెర్షన్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మూవీ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద గుర్తుండిపోయే రికార్డ్‌లను నమోదు చేసింది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో కూడా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. ఓటీటీ కోసం రీలోడెడ్ వర్షన్ పేరుతో అదనం మరో 24 నిమిషాల సీన్లను కలిపారు. దీంతో ఈ మూవీ నిడివి మొత్తం 3 గంటల 40 నిమిషాలుగా ఉంది.



# ఒక్క సినిమాతో లెవెలే మారిపోయింది

గత శుక్రవారం మంచి అంచనాల మధ్య విడుదలైన హిందీ సినిమా.. చావా. లెజెండరీ కింగ్ ఛత్రపతి శివాజీ తనయుడు శంబాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. ఈ సినిమా ప్రోమోలన్నీ బాగున్నప్పటికీ.. విక్కీ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టి తీసిన భారీ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఏమాత్రం వర్కవుట్ అవుతుందో అన్న సందేహాలు ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమయ్యాయి. అందులోనూ అన్ సీజన్ అయిన ఫిబ్రవరిలో ‘చావా’ ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో థియేటర్లకు రప్పించగలగా అన్న అనుమానాలూ కలిగాయి. కానీ ‘చావా’ బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేస్తోంది. తొలి వారాంతంలో వంద కోట్లకు పైగా వసూళ్లు కొల్లగొట్టింది. బాలీవుడ్లో పెద్ద పెద్ద స్టార్ల సినిమాలకు కూడా ఓపెనింగ్స్ పడిపోతుండగా.. విక్కీ చిత్రానికి తొలి వీకెండ్లో ఏ రోజూ 30 కోట్లకు తక్కువ కాకుండా వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సినిమాలో కంటెంట్‌కు తోడు.. విక్కీ స్టార్ పవర్ ఈ సినిమాకు బాగానే కలిసొస్తోంది.గత కొన్నేళ్ల నుంచి మంచి మంచి సినిమాలు, అదిరిపోయే పెర్ఫామెన్సులతో విక్కీ ప్రేక్షకాదరణ పెంచుకుంటూ వస్తున్నాడు. ‘సర్దార్ ఉద్ధమ్ సింగ్’, ‘శ్యామ్ బహద్దూర్’ లాంటి చిత్రాల్లో విక్కీ నటనకు హిందీ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఇప్పుడు ‘చావా’లో శంబాజీ మహారాజ్ పాత్రలో తన స్క్రీన్ ప్రెజెన్స్, యాక్టింగ్ వేరే లెవెల్ అని చెప్పాలి. ‘చావా’ థియేటర్లలో ప్రేక్షకుల భావోద్వేగాలు, స్టాండింగ్ ఒవేషన్లు చూస్తుంటే ఈ సినిమా, విక్కీ పెర్ఫామెన్స్ వారిని ఎంతగా కదిలిస్తున్నాయో అర్థమవుతుంది. విక్కీ పెర్ఫామెన్స్‌కు సంబంధించి కొన్ని వీడియో క్లిప్స్ కూడా సోషల్ మీడియాలో తెగ తిరుగుతున్నాయి. ఇప్పటికే మంచి నటుడిగా గుర్తింపు సంపాదించినప్పటికీ.. శంబాజీ పాత్రలో వీరత్వాన్ని, రౌద్ర రసాన్ని, భావోద్వేగాలను విక్కీ పండించిన తీరు అద్భుతం అనే చెప్పాలి.

## మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిన ‘మిస్టర్ బచ్చన్’ భామ



రవితేజ హీరోగా.. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ‘మిస్టర్ బచ్చన్’ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడిన భాగ్యశ్రీకి మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. దీంతో ఈ సుందరి టాలీవుడ్‌లో ఆమె వరుస ఆఫర్లతో బిజీగా మారిపోయింది. తాజాగా ఈ భామ మరో క్రేజీ ఆఫర్ కొట్టినట్లు టాక్ వినిపిస్తుంది.కోలీవుడ్ స్టార్ హీరో సూర్య సరసన నటించేందుకు భాగ్యశ్రీకి ఆఫర్ వచ్చినట్లు సమాచారం. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య ఓ సినిమా చేస్తున్నారని ఎప్పటి నుంచో టాక్ నడుస్తోంది. ఈ సినిమా కోసం భాగ్యశ్రీని హీరోయిన్‌గా అడిగినట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకి జివి ప్రకాశ్ సంగీతం అందించనున్నాడట. ఈ సినిమా ఈ ఏడాది మేలో పట్టాలెక్కనుందని టాక్. ఇక భాగ్యశ్రీ ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం ‘కాంత’ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాని రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అంతేకాక.. మహేశ్ దర్శకత్వంలో రామ్ పోతినేని 22 చిత్రంగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌లో భాగ్యశ్రీ నటిస్తుంది. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న కింగ్‌డమ్ సినిమా కోసం ఈమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

# అనుపమకు ‘డ్రాగన్’ బర్త్ డే గిఫ్ట్ అయ్యేనా



మలయాళ చిత్రం ‘ప్రేమమ్’ తో 2015లో చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనుపమా పరమేశ్వరన్ ఈ దశాబ్ద కాలంలో దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మలయాళ సినిమాల్లో తొలిసారి నటించినా... ఆ తర్వాత సంవత్సరమే ‘అ...ఆ’ తో తెలుగు రంగంలోకి అడుగపెట్టింది. అంతేకాదు... మలయాళంలో ‘ప్రేమమ్’లో చేసిన పాత్రనే తెలుగు రీమేక్ లోనూ చేసింది. ‘అగరొత్తుల కురులే వలగ విసిరేసి’ కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. అదే యేడాది ‘కోడి’ మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది.

దిల్ రాజ్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న ‘శతమానం భవతి’ చిత్రం అనుపమా పరమేశ్వరన్ కు మంచి విజయాన్నే కాదు చక్కని పేరూ తెచ్చిపెట్టింది. ఈ సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ వినోదాత్మక చిత్రం అవార్డుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదు నందీ అవార్డులనూ గెలుచుకుంది. ఆ తర్వాత అనుపమా తెలుగులో చేసిన చిత్రాలేవీ పెద్దంత కమర్షియల్ సక్సెస్ సాధించలేదు. కానీ తమిళ రీమేక్ వచ్చిన ‘రాక్షసుడు’ ఫర్వాలేదనిపించింది. ఇక మూడేళ్ళ క్రితం వచ్చిన ‘రౌడీ బాయ్స్’ నుండి అనుపమా కాస్తంత గ్లామర్ ట్రీట్ ఇవ్వడం మొదలెట్టింది. అప్పటి వరకూ పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమా కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. ‘కార్తికేయ –2’లో పద్ధతి గల పాత్ర చేసినా... ‘టిల్లు స్క్వేర్’ లో లిప్ లాక్స్ తో సందడి చేసేసింది. గ్లామర్ పాత్రలకు అనుపమా న్యాయం చేస్తుందని ఆ సినిమా నిరూపించింది. పద్ధతిగల పాత్రల మీదుగా అందాల ఆరబోతకు జండా ఊపేసిన అనుపమా పరమేశ్వరన్ ‘బట్లర్ ఫ్లై’ వంటి లేడీ ఓరియంటెడ్ థ్రిల్లర్ మూవీలోనూ నటించింది. అలానే థాట్ ప్రొవోకింగ్ షార్ట్ ఫిల్మ్ సైతం చేసింది. ఇప్పుడు కూడా తెలుగులో ‘పరదా’ సినిమాలో అర్థవంతమైన పాత్రను పోషించింది. ఇవే కాకుండా ‘బైసన్’, లాక్ డౌన్, పెట్ డిటెక్టివ్, మరీచిక’ వంటి సినిమాలలో అనుపమా నటిస్తోంది. ఫిబ్రవరి 21న రాబోతున్న ‘డ్రాగన్’లో అనుపమా పరమేశ్వరన్... ప్రదీప్ రంగనాథన్ సరసన నటించింది. ఇది కూడా యూత్ ఫుల్ ఎంటర్ టైనరే! ‘లవ్ టుడే’ తో ఇప్పటికే యూత్ ను అట్రాక్స్ చేసిన ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ మూవీ ‘డ్రాగన్’ కూడా హిట్ అయితే... అది అనుపమకు అభిమానులు ఇచ్చిన బర్త్ డే గిఫ్ట్ అనుకోవచ్చు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330